Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 51 Issue No :51 | శనివారం Saturday | జనవరి 24, 2026 24 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# అన్నవరం ప్రసాదామా.. ఎలుకలు తినే పదార్థమా..



**సత్య దేవుని కలంకం తెచ్చిపెడుతున్న ఉద్యోగుల పనితీరు..**

- హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రసాద అమ్మకాలు.
- పట్టించుకోని అధికార యంత్రాంగం..
- అయ్యో సత్య దేవా ఏమిటీ ఘోరం..
- అన్నవరం లో క్షేత్రస్థాయి అధికారులు లేరా....
- అసలు ఈవో ఉన్నారా లేదా ఉంటే అసలుపట్టించుకోరా....
- ఇదేమి ఘోరం సత్యదేవ...!

(పట్నాయక్, ప్రజాభూమి ఉభయ గోదావరి జిల్లాల ఇంచార్జ్ )

ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి తరువాత అంత పేరు ఉన్న మహా క్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి క్షేత్రం. ఈ క్షేత్రం ప్రపంచంలోనే అతి ప్రఖ్యాత కాంచిన పుణ్య క్షేత్రం. ఈ క్షేత్రంలో ఎవరైనా వ్రతం చేయించుకుంటే వారికి ఉన్న కష్టాలన్నీ తీరిపోయి ప్రశాంతమైన వాతావరణంలో తమ జీవితాలు వద్దుల్లుతాయని అమూల్యమైన నమ్మకం.

ఈ పుణ్యక్షేత్రంలో కాలు పెడితే చాలు తాము అనుభవిస్తున్న కష్టాలు పోతాయని భారత దేశంలో ఉన్న ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ మీసాల స్వామిని కొలుస్తారు. పరమ పుణ్యమైన ఈ క్షేత్రంలో అనేక లక్షల మంది వచ్చి స్వామివారి దర్శనంతో పాటు వేలాది రూపాయలు వెచ్చించి వ్రతాలు చేసుకుని భక్తిశ్రద్ధలతో మనః పూర్వకముగా కొలుస్తారు. స్వామివారి ముఖ దర్శనం చేసుకుంటే చాలు వారికి అష్ట కష్టాలు తీరిపోయి తమ జీవనమే మారిపోయింది అన్న విధంగా శ్రీ సత్యనారాయణ స్వామిని కొంగుబంగారంగా కొలువైన దేవుడుగా స్వామివారిని సేవిస్తారు. అయితే ప్రపంచమంతటికి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి అత్యంత ప్రీతిపాతమైన భగవంతుడిని కొలుస్తున్న నేపథ్యంలో శ్రీ స్వామివారి ప్రసాదాలు తయారీ నుండి అమ్మకాల వరకు అన్ని అపవిత్రలే... భారత దేశంలో తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంతో సమానంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం కూడా అంత పవిత్రంగా భక్తులు స్వీకరిస్తారు. హిందూ దేవాలయాల్లో ఎంతో పరిశుభ్రతతో ప్రసాదాలు తయారీ, దేవుని దర్శనాలు జరుగుతూ ఉంటాయి.

2 పేజీలో..



# బాబోయ్ బంగారం..

**ఒక్కరోజులో ఎంత పెరిగిందో చూడండి!**

- ఒక్కరోజే రూ.5,000 పెరిగి ఆల్-టైమ్ రికార్డు స్థాయికి చేరిన బంగారం ధర
- హైదరాబాద్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,59,954
- అంతర్జాతీయ ఉద్రిక్తతలతో సురక్షిత పెట్టుబడిగా పసిడికి పెరిగిన డిమాండ్
- కిలో వెండి ధర కూడా రూ.3.25 లక్షలకు పెరిగి సరికొత్త గరిష్ఠానికి
- ప్రతి తగ్గుదల కొనుగోలుకు అవకాశమేనని సూచిస్తున్న కమోడిటీ నిపుణులు

2 పేజీలో..

న్యూఢిల్లీ : బంగారం ధరలు మరోసారి మోత మోగించాయి. శుక్రవారం ఒక్కరోజే తులం బంగారంపై ఏకంగా రూ.5,000 పెరిగి సరికొత్త ఆల్-టైమ్ రికార్డు స్థాయికి చేరింది. కొద్దిరోజులుగా కొంత తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన పసిడి, అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా మళ్లీ సురక్షిత పెట్టుబడిగా మారి, ధరలు ఆకాశాన్నంటాయి.



- మిగతా 2లో..

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం



- ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం
- వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి, ఒంగోలు : నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.



# బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి

**రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్**

- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎసంఈ లను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సీఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్ఎంఈలు ఎదిగేలా...మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. అలాగే ఎంఎస్ఎంఈలు వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్లు ముఖ్యమంత్రికి తెలిపారు.

2 లో



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**రాష్ట్రపతి, ప్రధాని నివాళి**

న్యూఢిల్లీ : నేడు స్వాతంత్ర్య పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి. నేతాజీ జయంతిని పురస్కరించుకుని కేంద్రం నేతాజీ జయంతిని పరాక్రమ దివాస్గా జరుపుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్లో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నివాళులర్పించారు. 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమ్ దివాస్గా జరుపుకుంటారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఈ గొప్ప నాయకుడికి నా వినయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. నేతాజీ ఇచ్చిన స్వాతంత్ర్య పిలుపు లక్షలాది మంది భారతీయుల హృదయాల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఐక్యత, జాతీయవాద స్ఫూర్తిని మేల్కొల్పింది.

- మిగతా 2లో..



# ఈ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అమరావతిలో రాజధాని రైతులకు ఈ-లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు చేసినట్లు ఏపీ సీఆర్డీఏ అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించిన వారు పేర్కొన్నారు. ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నామన్నారు. పల్లపు ప్రాంతాలు, సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంత మంది అపోహ మాత్రమేనని తెలిపారు. దక్షిణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ప్లాటుగా పరిగణించలేదని అన్నారు. రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం ప్రక్రియ జరిగిందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

# దుర్గ గుడిలో వైభవంగా శ్రీ పంచమి వేడుకలు

- వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా అమ్మవారి ప్రసాదాలు కంకణాలు, పెన్ను కుంకుమ పంపిణి
- చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన ఆలయ అర్చక స్వాములు
- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పాలకమండలి, అధికారులు



2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ(ఇంద్రకీలాద్రి) : శ్రీ పంచమి పండుగ సందర్భంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న ప్రసిద్ధ దుర్గ ఆలయాన్ని దాదాపు 25,000 మంది విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులు ఈ శుభప్రదమైన రోజున అమ్మవారి ఆశీస్సుల కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే రావడం ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈ.ఓ. వి.కె. సీనా నాయక్, , ప్రధాన అర్చకులు లింగం బొట్ల దుర్గా ప్రసాద్, ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్లతో కలిసి అమ్మవారికి పెన్నులు, పుష్పాలను సమర్పించారు.

# మీడియా కథనాన్ని ఖండించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ

- అసత్య ప్రచారాలు చేయొద్దు
- నియోజకవర్గం లోని టిడిపి నాయకులతో కలిసే వెళ్తున్నాము
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి(సూళ్లూరుపేట) : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆమెపై ఆమె కుటుంబం పై ఒక మీడియాలో వచ్చిన కథనాలపై మీడియా సమావేశం నిర్వహించి ఖండించారు. అవాస్తవాలు అసత్యాలు ప్రచారం చేయొద్దంటూ సదరు మీడియా సంస్థకు మీడియా ప్రతినిధులను ఆమె కోరారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి!

మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే....అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయటపడటం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి.ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కులవివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళ్లు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవరసం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పోరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# బాబోయ్ బంగారం..

వెండి ధర కూడా ఇదే బాటలో పయనించి కొత్త శిఖరాలను తాకింది. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ముఖ్యంగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఇరాన్ చుట్టూ అమెరికా తన బలగాలను మోహరించడం వంటి పరిణామాలు అంతర్జాతీయ మార్కెట్లలో ఆందోళనలను పెంచాయి. దీంతో మదుపర్లు తమ పెట్టుబడులను స్టాక్ మార్కెట్ల నుంచి తీసి, భద్రమైన సాధనంగా భావించే బంగారం వైపు మళ్లించారు. ఫలితంగా, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,945 డాలర్లకు ఎగబాకింది. ఔన్సు వెండి ధర కూడా 98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ ప్రభావంతో దేశీయ మార్కెట్లలోనూ ధరలు భగ్గుమన్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్?లో శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయానికి, 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర గురువారంతో పోలిస్తే రూ.5,000 పెరిగి రూ.1,59,954కి చేరింది. ఇక 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర తులం రూ.1,41,000 వద్ద కొనసాగుతోంది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.3.25 లక్షల వద్ద ట్రేడవుతోంది.

**మదుపర్లు ఏం చేయాలి నిపుణుల సూచనలు**

ప్రస్తుత రికార్డు స్థాయిల నేపథ్యంలో మదుపర్లు, ట్రేడర్లు అనుసరించాల్సిన వ్యూహాలపై కమోడిటీ నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం... బంగారం ధర తగ్గిన ప్రతిసారీ కొనుగోలు చేయడం మంచి వ్యూహం. వీజిఖ మార్కెట్‌లో బంగారం ధర రూ.1,54,400 వద్ద మద్దతు పొందుతుందని, రూ.1,58,500 వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని నిపుణులు తెలిపారు. రానున్న రోజుల్లో బంగారం ధర రూ.1,62,000 నుంచి రూ.1,70,000 వరకు వెళ్లే అవకాశం ఉందని వారి అంచనా. వెండి విషయంలోనూ ఇదే వ్యూహాన్ని సూచిస్తూ, ధర రూ.3,35,000 నుంచి రూ.3,50,000 స్థాయిలను తాకే అవకాశాలున్నాయని తెలిపారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితి కొనసాగినంత కాలం బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మార్కెట్ అస్థిరతను దృష్టిలో ఉంచుకుని, రిస్క్ మేనేజ్?మెంట్?తో జాగ్రత్తగా ట్రేడ్ చేయాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


# అన్నవరం ప్రసాదామా... ఎలుకలు తినే పదార్ధమా..



కానీ అంతే పరమ పవిత్రమైన దేవాలయంలో ఒకటైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం తయారీలో కూడా అపరిశుభ్రత తోపాటు అమ్మకాలలో ఎలకలు సేవించిన ప్రసాదాలను విక్రయించే ప్రాంతాలలో భక్తులకు అమ్మడం హిందువులకు అపవిత్రముగా భావిస్తున్నారు. అన్నవరం దేవస్థానానికి చెందిన 16వ నెంబర్ జాతీయ రహదారిలో ఉన్న ప్రసాదం కౌంటర్ ను పరిశీలిస్తే హిందువుల మనోభావానికి కళంకితం తెచ్చినట్లుగానే ఉంది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో హైవే మీద ఉన్న ప్రసాదం కౌంటర్ లో భక్తులు ప్రసాదం కొనుక్కునేందుకు వెళ్లగా ప్రసాదం నిల్వంచే బుట్టల్లో వందలాది ఎలుకలు సత్య దేవ ప్రసాదం తింటూ ఉండడం భక్తులు ఆవేదన కల్గింది. అదేమిటి అని ప్రశ్నిస్తే ఇక్కడ అలాగే ఉంటుంది మీకు కావలిస్తే తీసుకెళ్లండి లేకపోతే మానేయండి అని సిబ్బంది మాట్లాడడం చూస్తే అన్నవరం క్షేత్ర పాలకులు పరిస్థితి కూడా అదే పరిస్థితిలో ఉందని ఎవరికైనా తేట తెల్లమవుతుంది. ప్రసాదం బుట్టల్లో ఎలుకలు ఉండి ప్రసాదాన్ని ఎంగిలి చేస్తుంటే అది చూస్తూ భక్తులు అమ్మే వారిని ప్రశ్నిస్తే వారి నుండి వచ్చే జవాబు ఈ విధంగా ఉంది. అవును అలాగే ఉంటాయి మీకు ఇష్టమైతే కొనుక్కోండి లేకపోతే పొండి అన్న విధానాన్ని పరిశీలిస్తే అన్నవరం క్షేత్రంలోని అధికారుల పనితీరు కి నిలువుద్దముగా భక్తులు ఆక్షేపిస్తున్నారు. తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం ఏ విధంగా ఉంటుందో అదే రీతిలో భారతదేశం నల్లులు మూలం నుండి భక్తులు ఈ క్షేత్రానికి వచ్చి వ్రతాలు చేసుకుని భక్తిశ్రద్ధలతో దేవస్థానం అందించే ప్రసాదం పరమపాత్రంగా భావించి స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలో ప్రసాదాలు అమ్మే ప్రాంతాలలోనే ఈ విధంగా భక్తులకు జవాబు వస్తుంటే మరి కొండపైన వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆస్థానం ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాలని భక్తులు ఆరోపిస్తున్నారు. కొండపైన కూడా అపరిశుద్ధమైన వాతావరణం కొలువై ఉంటుందని భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి నుండి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పరమ పవిత్రంగా అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఆలోచన చేసి దేవస్థానంలో అన్ని విషయాలలో అవగాహన తో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఇలా నిర్లక్ష్య వైఖరి కలిగిన అధికారుల పై కచ్చితంగా చర్య తీసుకోవాల్సిందే నని భక్తులు అధికారులను కోరుతున్నారు. హిందువుల మనోభావాలకు మచ్చ తెచ్చే ఇలాంటి అధికారులను సస్పెండ్ చేయాలని ఈ దేవాలయాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి నిమిషం పర్యవేక్షణలో జరపలని కోరుతున్నారు. దేవాలయం ఆచార వ్యవహారాల్లో గాని ప్రసాదం తయారీలో గాని నాణ్యత లో లోపించకుండా ఈ పుణ్యక్షేత్ర అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గురువారం రాత్రి 11 గంటలకు 16వ నెంబరు జాతీయ రహదారిపై విక్రయిస్తున్న శ్రీ స్వామి వారి ప్రసాద కౌంటర్ లో జరిగిన సంఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతుండటం తో దీనిపై అధికార యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్య తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాలని భక్తులు యాత్రికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఈవో ని వివరణ అడిగే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేక పోవడం గమనార్హం.

**(అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి పుణ్య క్షేత్రంలో జరిగే అపచారాలు మరి విషయాలు విశేషాలతో మరో సంచికలో)**

# బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి




ఎంఎస్ఎంఈలకు కు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసిన బ్యాంకర్లు సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీ-షెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస్ఎంఈలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎసంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎంసంఈలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు... పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద-ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం**

"పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్దంగా ఉంది. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి.ఇకపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించండి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**స్టార్టప్ లకు బ్యాంకర్ల సహకారం. :** ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు బ్యాంకర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్ హబ్‌కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్‌కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్‌కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్‌కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్‌కు హెచ్డీఎఫ్సీ బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ. 10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం. ఎసల్ బీసీ సమావేశానికి హాజరైన వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం



శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ . వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

## దుర్గ గుడిలో వైభవంగా శ్రీ పంచమి వేడుకలు

6వ అంతస్తులో ఉన్న మహామండపానికి చేసిన సుందరమైన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పవిత్ర ప్రదేశంలోనే వేలాది మంది విద్యార్థులకు పెన్నులు ప్రసాదం పంపిణీ చేసే ముఖ్యమైన కార్యక్రమం జరిగింది.చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈ.ఓ. వి.కె. సీనా నాయక్, పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న బోర్డు సభ్యులలో అవ్వారు శ్రీనివాస రావు, బడేటి ధర్మ రావు, జింకా లక్ష్మీదేవి, పానబాక భూలక్ష్మి, అలాగే ప్రత్యేక ఆహ్వానితులు వేలగపూడి శంకర్ బాబు మరియు మార్తి రామ బ్రహ్మం ఉన్నారు. ఈ కార్యక్రమాలను మరింత సుసంపన్నం చేస్తూ, ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ స్వయంగా అనేక మంది పిల్లలకు సాంప్రదాయ అక్షరాభ్యాసం నిర్వహించారు, దుర్గామాత దివ్య సన్నిధిలో వారి విద్యాభ్యాసానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని విద్య పట్ల అర్థవంతమైన సూచనను కలగలిపి ఘన విజయవంతమయ్యాయి.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

భారత జాతీయ సైన్యం ద్వారా ఆయన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నిర్ణయాత్మక నాయకత్వాన్ని అందించడమే కాకుండా.. దానిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఆదర్శాలు నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, నేతాజీ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ ఆలోచనలు కాలాతీతమైనవి. తరతరాలకు ప్రేరణాత్మమైనవి అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కొనియాడారు.



## మీడియా కథనాన్ని ఖండించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ

ఈ సందర్భంగా ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై నమ్మకం ఉంచి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినప్పటి నుండి గెలిచిన తర్వాత కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రచారంలో మాతో నడిచిన నాయకులు గెలిచిన తర్వాత కూడా మాతో ఉన్నారు అని నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం నాయకులందరూ అందరిని కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి ముందుకెళ్తున్నానని ఆమె అన్నారు. శాసన సభ్యురాలుగా తొలిసారిగా గెలిచిన నాకు మా నాన్న సహాయ సహకారాలతో, ప్రతి ఒక్క అధికారితో, ప్రతి ఒక్క తెదేపా నాయకులతో కలిసి ముందుకు వెళుతున్నామని, సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము నుండి, గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట కార్యక్రమం వరకు ప్రతి ఒక్క నాయకులతో కలసి ప్రతి కార్యక్రమానికి వెళుతున్నామని దయచేసి ఎవరు కూడా అసత్య ప్రచారాలు చేయొద్దని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి కొరకు 50 కోట్ల నిధుతో అభివృద్ధి, అలాగే సుమారు 4 కోట్ల సీఎంఆర?ఫ్ చెక్కులతో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రతి పేద వాడిని ఆదుకున్నామని, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఉమ్మడి కూటమి ప్రభుత్వ నాయకులతో నాకు ఎటువంటి విభేదాలు లేవని, నియోజకవర్గంలో జరిగే ఏ కార్యక్రమానికైనా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తామని తెలిపారు. ఒక బంతిని ఎలాగైతే భూమికి కొడితే పైకి వెళుతుందో, అలాగే నాపై అసత్య ప్రచారాలు చేసినా నేను దానిని ఛాలెంజ్ గా తీసుకొని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముందుకు వెళతానని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతో రమేష్, తెదేపా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, 786 రఫీ, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర, పెల్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,బొమ్మని పళని, కరకంబేటీ సుబ్రహ్మణ్యం, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శనివారం, జనవరి 24, 2026



# రక్తదానం మహా యజ్ఞఫలం..

## రక్తదానంతో నిండు ప్రాణాలను కాపాడుద్దాం:జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రక్తదానం మహా యజ్ఞఫలంతో సమానమని రక్తదానం చేయడం ద్వారా ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం అదృష్టంగా ప్రతి ఒక్కరూ భావించాల్సిన అవసరం ఉందని రక్తదానానికి మించిన మరొక దానం లేదని రక్తదానం చేసేలా యువతను ప్రోత్సహించాలల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.స్వాంతంత్ర సమరయోదుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు నలంద విద్యా సంస్థల సంయుక్త అధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు గల నలంద డీగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాస శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహా యజ్ఞఫలం లాంటిదన్నారు. రక్తదానం అనేక మంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అన్నారు. రక్తదానం చేసిన వారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడడంలో కలిగిన అనందం మరోకటి ఉండదన్నారు. రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని తలసీమియా వ్యాధికి గురైన వారి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటుందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని యువతకు తెలియ చెప్పి రక్తదాసం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి. సమరం మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ ద్వారా రక్తాన్ని అందుబాటులో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా. వెలగా జోష్, సెక్రటరి సిహెచ్ చిట్టిబాబు, నలంద కళాశాల కర్స్పాండెంట్ ఏ. విజయబాబు, ప్రిన్సిపాల్ అనురాధ, కళాశాల ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ లో అక్షరాభ్యాస కార్యక్రమం



**- పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి**








ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం భక్తి శ్రద్ధలతో సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ఘనంగా నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యా దేవత అయిన సరస్వతి దేవిని ప్రార్థిస్తూ, విద్యారంభానికి ఈ పర్వదినం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.
చిన్న వయస్సులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడమే అక్షరాభ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.




# భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాస ప్రాంగణంలో ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర మంత్రి, యువనాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం అంకితభావంతో పని చేస్తున్న నారా లోకేష్ నాయకత్వాన్ని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంక్షేమం–అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు అందించా లని ఆకాంక్షిస్తున్నట్లు అన్ని తెలిపారు.ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజాసేవే ధ్యేయంగా నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## దీనబంధు ఆశ్రమ వాసులకు అల్పాహారం




ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి కాలనీ సమీపాన ఉన్న దీనబంధువుల వికలాంగుల ఆశ్రమం లో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్. రవి ఆదేశాల మేరకు హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. బాషా ఆధ్వర్యంలో దీనబంధు మానసిక వికలాంగులకు అల్పాహారం చేశారు. అనంతరం నారా లోకేష్ జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీనబంధువు మానసిక వికలాం గుల ఆశ్రమ సేవకుడు కె జనార్ధన్ రెడ్డి మాట్లాడు తూ నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఇంకా మరెన్నో ఉన్నంత పదవులుఅధిరోహించాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా కోరుకుంటూ దేవునిప్రార్థన చేశారు. తన అంగవైకల్యంరీత్యా ప్రభుత్వం ఆరువేల రూపాయలు పెంక్షన్ ను అందిస్తుందని తన మాన సిక అంగవైకల్యాన్ని అక్కడున్న తేదేపా నాయకు లకు చూపిస్తూ తనకు 15,000 రూపాయలు పెన్షన్ అందించే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి తమకు సహాయ పడవలసిందిగా నాయకులను ఆయన కోరారు.ఈ సందర్భంగా హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా స్పందిస్తూ నీ సమస్యను ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తప్పకుండా తీసుకువెళ్లి 15000 పెంక్షన్ ను అందించడానికి తెలుగుదేశం పార్టీ తరుపున కృషి చేస్తాం అని ఆయనకు మాట ఇచ్చారు. కార్యక్రమం లో తెదేపా నాయకులు తుమ్మలపల్లి విశ్వనాథరెడ్డి, కాంబల్లె గంగాధర్ రెడ్డి,సమద్, ఉమర్, వెంకటేశ్వర్ రెడ్డి, మా భాష, షరీఫ్,భాషా,విశ్వనాధ్ తదితరు లు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

❖ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలి ❖ గంజాయి కేసుల్లో పట్టుబడితే జైలుశిక్షే ❖ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం ❖ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్




ప్రజాభూమి, హిందూపురం టౌన్: విద్యార్థులు, యువతమత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన యువత ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శుక్రవారం హిందూపురంలో పెద్ద ఎత్తున యువత, పట్టణ ప్రజలు, ప్రముఖులుతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ర్యాలీలో డిఎస్పీ మహేష్ తో పాటు హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ప్రభుత్వాసుపత్రి మానసిక వైద్యనిపుణులు డాక్టర్ జీవన పాల్గొన్నారు. ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం స్థానిక కంచి కామాక్షి కళ్యాణమండపంలో జరిగిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం భవిష్యత్తును అంధకారంగా మారుస్తుందని, మరి ముఖ్యంగా యువత భవితను అధోగతి పాలు చేస్తుందని, యువత మేలుకో... డ్రగ్స్ మానుకో అంటూ సూచించారు. యువతను మత్తు పదార్థాల మాయజాలం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవారిచే లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వాడకం దారులను సమాజంలో చిన్నచూపు, కుటుంబంలో కలహాలు, తమ ఉజ్వలమైన భవిష్యత్తు కూడా నాశనం చేసుకుంటారన్నారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ తోడుగా ఉంటూ గంజాయి లేని సత్యసాయి జిల్లా చేయడానికి సహకరించాలని కోరారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని, ఎవ్వరూ "డ్రగ్స్ వాడవద్దు" అనే సందేశం ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమం హిందూపురంలో నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో డ్రగ్స్ వాడకం పై కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాల చేపడుతున్నామన్నారు.డ్రగ్స్ బానిసలై ఎంతోమంది కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని తెలియజేశారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చిన్నచిన్న అలవాటు లాగే మనిషి జీవితాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయని తెలియజేశారు. ప్రస్తుతం ఎక్కువగా మాదకద్రవ్యాల వాడకం వల్లనే ఎక్కువ నేరాలు జరుగుతుండటం బాధాకరమన్నారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వారిలో అవగాహన పెంచాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి కుటుంబాన్ని కాపాడుకోవాలని మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. యుక్త వయసులో క్రమశిక్షణతో ఉన్న వ్యక్తులే జీవితంలో మంచి స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. యుక్త వయసులో చెడు అలవాట్లకు లోనైతే వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు.

గంజాయి, డ్రగ్స్ వాడకం, అమ్మడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అమ్ముతూ, వాడుతూ పట్టుబడి, నేరం రుజువు ఐతే 10 నుంచి 20 సంవత్సరాల వరకు శిక్ష పడుతుందన్నారు. పట్టుబడిన గంజాయి పరిమాణాన్ని బట్టి శిక్ష ఖరారవుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి వాడుతున్నట్లు తెలిస్తే 1972, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ చేయి,చేయి కలిపి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డాక్టర్ జీవన మాట్లాడుతూ, తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి పిల్లల పట్ల ప్రేమగా వ్యవహరించాలన్నారు. ఇలా చేయడం వల్ల వారి ప్రేమ పిల్లల పట్ల మత్తుగా ఉంటుందని, వారికి మరో మత్తు అవసరం లేదన్నారు. పిల్లలు తల్లిదండ్రుల వద్ద అధికంగా ఉంటారని, విద్యార్థులను గమనిస్తూ మంచి మార్గంలో నడిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లవచ్చని తెలియజేశారు. అనంతరండ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై వీడియోల రూపంలో విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సేఫ్ డ్రైవ్... సేవ్ లైఫ్...

**హెల్మెట్ ప్రాణానికి కవచం లాంటిది.. హెల్మెట్ తో డ్రైవ్ చెయ్యండి సురక్షితంగా గమ్యానికి చేరండి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ద్విచక్ర వాహన చోదకుల ప్రాణాలకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని హెల్మెట్ ధరించి వాహనం నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వాహన చోదకులకు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా మరియు పోలీసు శాఖల అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళల బైక్ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరెట్ వద్ద నుండి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం పై పూర్తి అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలలో చైతన్యం పెరిగి ఉద్యోగ వ్యాపార రంగాలలో ఎంతగానో రాణిస్తున్నారన్నారు. దైనందిక జీవితంలో మహిళలు అవసరాలకు అనుగుణంగా ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే మహిళల సంఖ్య నానాటికి పెరుగుతున్న తరుణంలో హెల్మెట్ ధరించడంపై మహిళలకు అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయడం ఎంతో అవసరమన్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం వాహనాలు నిర్లక్ష్యంగా నడవడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం వలన జరుగుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా బైక్ నడపడం సురక్షితం కాదన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపోవడం వలనేనని ఎక్కువ శాతం మరణాల బారిన పడుతున్నారన్నారు. హెల్మెట్ ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదనే విషయాన్ని ప్రతి ఒక్కరిలో గుర్తించేలా అవగాహన కల్పించే మరణాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు.డీసీపీ ఎస్ కె హసీనా బేగం మాట్లాడుతూ కార్లు ద్విచక్ర వాహనాలు నడిపే వాహన చోదకులు సీటు బెల్టు హెల్మెట్ తప్పక ధరించి వాహనాలను నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పోలీసు రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలతో బైక్ ర్యాలీని నిర్వహించి హెల్మెట్ వాడకంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించని కారణంగా నిండు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలన్నారు. ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక నిఘా ఉంచి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.మహిళా బైక్ హెల్మెట్ ర్యాలీ లో ఎసిపి వంశీధర్ గౌడ్, ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎండి అలీ, కె. శివరాం గౌడ్, ఎ.ఉదయ్ శివప్రసాద్, సిహెచ్ గీతాంజలి కెబిఎన్ కళాశాల ఏవో నారాయణ రావు, పలువురు మహిళాలు పాల్గొన్నారు.


# ఉద్యోగుల ప్రతిజ్ఞ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జనవరి 25వ తేదీన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో.. అంటూ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25న దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందన్నారు. ఓటరు నమోదు, ముఖ్యంగా యువతను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం దీని ప్రధాన ఉద్దేశం అని, "నా భారత్, నా ఓటు" (మై ఇండియా, మై ఓట్) అనే నేపథ్యంతో, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలలో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే స్పృహను ఇది కలిగిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జనవరి 25వ తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగానే నేడు ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించినట్లు డిఆర్ఓ కే చంద్రశేఖరరావు ఈ సందర్భంగా వివరించారు.ప్రతిజ్ఞ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీఓ జీ బాలసుబ్రహ్మణ్యం, ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాధిక తదితర ఉద్యోగులు, ఇబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె
వసంత పంచమి పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని తేజ హైస్కూల్ లో ప్రతిష్టించిన శ్రీ సరస్వతీ దేవికి విశేష పూజలు నిర్వహించామని తేజ హైస్కూల్ కరస్పాండెంట్ మహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరమ్మ లు తెలిపారు. ఇందులో భాగంగా అర్చకులు కుమార స్వామి నేతృత్వంలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహంకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. చిన్నపిల్లలకు అక్షరా భ్యాసం చేయించారు. అర్చకు లు నేతృత్వంలో సరస్వతీ దేవి పాదాల వద్ద విద్యార్థుల పుస్తకాలు, విద్యా సామాగ్రిని ఉంచి ఆరాధించి విద్యార్థులతో మంత్రోచ్చారణ చే యిం చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ వసంత పంచమి యావత్ భారదేశంలో విశే షంగా జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని విద్యావంతులు కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 24, జనవరి 2026

## గ్రామ గ్రామాన నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షల జీలుగుమిల్లి మండలంలో హోరెత్తించారు. జీలుగుమిల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు ఫ్రూట్స్ టిడిపి మండల అధ్యక్షులు సుంకు వల్లి సాయి ఆధ్వర్యంలో నిర్వహిం పజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాయి అలాగే బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు, శివాజీ ఉపాధ్యక్షులు జగబతుల సాయిరాం, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గారపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ గద్దె సుబ్రహ్మణ్యం, టిఎన?స?ఫ్ ప్రెసిడెంట్ బొలగని అఖిల్ సాయి, తెలుగుదేశం పార్టీ వీరాభిమాని ప్రత్తిపాటి మురళి, ఎలమటి పురుషోత్తం, కుందేటి సత్యనారాయణ,మరీదు పండు, కోడెల చిన్ని తదితరులు పాల్గొన్నారు. అంకంపాలెం పంచాయతీలో ఎంపీటీసీ నాని శ్రీను ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దర్భగూడెం గ్రామంలో భూలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. 12 పంచాయతీలలో నీ అన్ని గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు.

## ఈ నారిపై సిఆర్పిలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

వెలుగు మహిళా సమాఖ్య కామవరపుకోట ఆఫీసు నందు ఈ నారీ మరియు సిఆర్పిఎస్ కు 3వ రోజు శిక్షణ కార్యక్రమం ఏ పి ఎం సుబ్రమణ్యం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 10 సంఘాలకు ఒక ఈనారి చప్పున గ్రామ సంఘంలో 25 పై బడి సంఘాలు ఉంటే ఇద్దరు సిఆర్పిఎస్ ఉంటారు అని సంఘంలో మహిళలకు పుస్తక నిర్వహణ, మన డబ్బులు మన లెక్కలు యాప్ పై అవగానహ మరియు జీవనోపాధులు మెరుగుపర్చుకునే విధానం పై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ట్రైనింగ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కే న్ సుబ్రహ్మణ్యం, కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ పి రంగారావు, బి కృష్ణమూర్తి, పి గోపి లు ట్రైనింగ్ ఇచ్చారు .ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామ సంఘాల నుండి మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కోయిలగూడెం టిడిపి నాయకులు పెద్ద ఎత్తున విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.కొయ్యలగూడెం మండలం ఆరిపాటిదిబ్బలు లో గల స్కూల్ నందు భారీగా నాయకులు కార్యకర్తలు తో కలిసి వెళ్లె విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులు యువ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పంపిణీ చేసిన పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, జనసేన మండలం పార్టీ అధ్యక్షులు తోట రవి, ఎర్రంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ్రెడ్డి పూర్ణ,సోసైటీ అధ్యక్షులు దుగ్గిరాల బోస్,సోసైటీ అధ్యక్షులు కొనె శ్రీను,నల్లూరి గోపి, గన్నామని మోహన్ రావు, గెడ సూర్యప్రకాష్, చాపల ఏసురత్నం, మార్ని గోపాలకృష్ణ, కొడవటి రామకృష్ణ, మధుకూరి కృష్ణ,నిమ్మగడ్డ రాంబాబు, బొబ్బర రాజు, పారెపల్లి నరేష్, మట్ట శ్రీను, మాట్టే మణికంఠ, మన్నేడి సాయిబాబు,మార్ని శ్రీను,వాడపల్లి రాధాకృష్ణ, యల్లాపు సురేష్, ప్రగడ రమేష్, సుదగాని సత్యనారాయణ, రాంమోహన్,గార్లు తదితరులు పాల్గొన్నారు.

## పడమర వీధి గంగారమ్మ సన్నిధిలో జడ్పీ చైర్పర్సన్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు పడమర వీధిలో గల శ్రీ గంగానమ్మ తల్లిని దర్శించుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో రాష్ట్ర విద్య ఐటి మరియు మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మ దినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి వారి శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి కొరకు అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సాగిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి యువ నాయకులు, మంత్రి నారా లోకేష్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న దాదాపు 470 మంది పేషంట్లు , వారి అటెండెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి, స్వయంగా పండ్లు



పంపిణీ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, కార్యదక్షత కలిగిన నాయకుడిగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఎంతో అండగా నిలుస్తూ, మరో వైపు యువ మంత్రిగా రాష్ట్ర విద్యా శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తూ, ఐటీ



రంగానికి కేరాఫ్ గా రాష్ట్రాన్ని నిలిపేల కృషి చేస్తున్న నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగిందని, అటువంటి సమర్ధవంతమైన నాయకుడికి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించేలా వారి నాయకత్వంలో రాష్ట్రానికి, పార్టీ పటిష్టానికి మరింత మేలు జరిగేలా ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామసీత, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన సుధా, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రామ్ ప్రసాద్ , సెక్రటరీ దేవరపల్లి ఆదాం, అధికార ప్రతినిధి రేవతి, మండల పార్టీల అధ్యక్షులు ఈదుపుగంటి అనిల్, మరడాని రవి, నంబూరి నాగరాజు, కొల్లేరు సంఘం అధ్యక్షులు సైదు సత్యనారాయణ, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు మోరు శ్రావణి, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాస్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, మొండూరు సొసైటీ చైర్మన్ కొనకళ్ళ శివమణి గౌడ్, చాటపర్రు సొసైటీ ఛైర్మన్ కాలారీ శ్రీనాథ్ సహా నియోజకవర్గ పరిధిలోని పలువురు క్లస్టర్ ఇంచార్జ్ లు, సొసైటీల చైర్మన్‌లు , ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రణాళిక రూపొందించాలి

- పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడులలో 44 ఘాట్ల ఏర్పాటు
- గోదావరి పుష్కర ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్, కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రానున్న గోదావరి పుష్కరాలలో ఏలూరు జిల్లాలో సుమారు 50 లక్షల మందికి పైగా పుణ్య స్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కర ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027, జూన్,26వ తేదీ నుండి జులై, 7వ తేదీ వరకు ఉంటాయన్నారు. గోదావరి పుష్కరాలలో



పుణ్య స్నానాలకు గాను ఏలూరు జిల్లాలో పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 44 ఘాట్లను ఏర్పాటుచేసేందుకు గుర్తించడం జరిగిందన్నారు. పోలవరం మండలంలో 36, కుక్కునూరు మండలంలో 3, వేలేరుపాడు మండలంలో 5 ఏర్పాటుచేసేందుకు గుర్తించడం జరిగిందన్నారు. ఘాట్ల ఏర్పాటు, అభివృద్ధి, రోడ్ల అభివృద్ధి, గోదావరి పుష్కరాలకు విచ్చేసే భక్తులకు ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించి సమర్పించాల్సిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి తగిన విధంగా ఘాట్ల నిర్మాణం ఉండాలన్నారు. ఘాట్ల వద్ద టాయిలెట్లు, దుస్తులు మార్చుకునే గదులు, పిండప్రదానాలకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటుచేయాలన్నారు. ఘాట్ల వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలనీ, ఘాట్ల వద్ద భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన సంఖ్యలో భక్తులను పుణ్య స్నానాలకు అనుమతించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, వి. విశ్వేశ్వరరావు, డిపిఓ, ఇరిగేషన్, రహదారులు,భవనాలు, ఆర్ డబ్ల్యూఎస్, సంబంధిత మండల తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంగాలమ్మ సన్నిధిలో జిల్లా ఎస్పీ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ నగరంలోని దక్షిణపు వీధి గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన దక్షిణపు వీధి జాతర మహోత్సవ కార్యక్రమ రూట్ మ్యాప్ ను తనిఖీ చేశారు. జాతర సాగే మార్గంలో తనిఖీలు చేపట్టారు. జాతర నిర్వాహకులు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కు దక్షిణపు వీధి జాతర మహోత్సవ కార్యక్రమం 2026 మేమెంటోను అందించారు. జాతర కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేసామని ఎస్పీ తెలిపారు.

# పాలకొల్లులో ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పుట్టినరోజును పురస్కరించుకొని పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది వృద్ధులకు,మరో 100 మంది దివ్యాంగులకు దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత రక్త దానం చేశారు. మంత్రి రామానాయుడు కార్యాలయం వద్ద దివ్యాంగులకు కొత్త దుస్తులతో పాటు బియ్యం కాయగూరలను అందజేశారు. వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక క్లాత్ అండ్



యారన్ మర్చంట్ అసోసియేషన్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో రక్తదాన శిబిరమును మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు పండ్లు, జ్యూస్ అందజేశారు. మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు , బియ్యం అందజేశారు. అగర్తిపాలెం గ్రామంలో దివ్యాంగులు, వృద్ధులకు దుస్తులు, బియ్యం అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి, వల్లభు శ్రీనివాస్, మహమ్మద్ జానీ,కర్నేన గౌర్నాయుడు కర్నేన రోజారమణి ధనాని సూర్య ప్రకాష్,,మండాది అవినాష్, పొట్నూరి శ్రీనివాస్, గాదే చిన్న వెంకన్న, అల్లం తాతాజీ, ముప్పిరి సత్యనారాయణ, జనసేన నాయకులు తులా రామలింగేశ్వరరావు,మల్లుల వెంకట్, పాముల రజిని రుద్రరాజు రామచంద్ర రాజు , అందే కోటి వీరభద్రం బోనం నాని, మామిడి శెట్టి పెద్ది రాజు బొప్పన చిన్న, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతులను వెంటనే చేపట్టాలి.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం డిమాండ్.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పదోన్నతులను వెంటనే చేపట్టాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో కోట రామచంద్రపురంలో గిరిజన సంక్షేమ శాఖ, డిప్యూటీ డైరెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొడియం గంగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాయం పోశియ్యలు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధిత శాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను ఐటిడిఏ అధికారులు తక్షణమే అమలు చేయాలని కోరారు. శాఖ అధికారుల ఉత్తరుల అమలుతో తెలుగు భాషా పండితులు 24, హిందీ పండితులు 18,వ్యాయామ ఉపాధ్యాయులు 19 మంది పదోన్నతులకు అవకాశం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ఉత్తర్వులను అమలు చేయడంపై గిరిజన సంక్షేమ శాఖ, డిప్యూటీ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు కంగాల వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు మూలం లింగరాజు, జిల్లా అధ్యక్షుడు చౌడం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి మొడియం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే ఘనంగా వసంత పంచమి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

వసంత పంచమి పర్వదినం సందర్భంగా విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బుట్టాయగూడెం విద్యా రోహిణి డిజిటల్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులచే సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి అర్చన అనంతరం వేద పండితులు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేద ఆశీర్వచనం అందించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వారికి బహుమతులు అందజేశారు. రానున్న పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు ఘన విజయం



సాధించాలని ఆశీస్సులు అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ కొం దేపాటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు అంతా మంచి జరగాలని, ఆ జగన్మాత ఆశీ స్సులు ఎల్లప్పుడూ చిన్నారులకు ఉండాలని, అమితమైన జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు. విద్యార్థులకు బహుమతులు అందించారు.

# పాలకొల్లు-భీమవరం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి పనులను త్వరగా ప్రారంభించాలి

### సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

విజయవాడ రైల్వే డివిజన్ లో జరిగిన 134వ డి ఆర్ యు సి సి మీటింగు నందు బిజెపి సీనియర్ నాయకులు, సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ శుక్రవారం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన ఆ సమావేశం లో జరిగిన విషయాల ను స్థానిక విలేకర్లుకు తెలిపారు. పాలకొల్లు మరియు పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, భక్తులు, సీనియర్ సిటిజన్స్, అన్ని వ్యాపార సంస్థల తరఫున ఛాంబర్ ఆఫ్ కామర్స్ తదితరుల సౌకర్యార్థము పాత ట్రైన్లు పునరుద్ధరణ, వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతి రోజు నడపడం, కొత్తగా కొన్ని ఊర్లకు ట్రైన్లు వెయ్యడం, ట్రైన్ల నిర్వహణ, పాలకొల్లు స్టేషన్ లోని సౌకర్యాలు తదితర అంశాలను గురించి చర్చించి మెమోరండం ఇవ్వడం జరిగినది అని తెలిపారు. ఈ విషయాలన్నీ కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తో చర్చించడం జరిగినదని ఆయన కేంద్ర రైల్వే మంత్రి తో మాట్లాడి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించడం జరిగిందని ఈ సందర్భంగా కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మెమోరండంలో

**పేర్కొన్న అంశాలు:**

నరసాపురం నుండి కాశి మరియు అహ్మదాబాద్ లకు కొత్త ట్రైన్లు వేయాలి.పూర్వం ఉన్న నరసాపురం నుండి విశాఖపట్నం అలాగే భీమవరం నుండి రాజమండ్రి ట్రైన్ లను తిరిగి పునరుద్ధరించాలి.నర్సాపురం నుండి బెంగళూరు, తిరువన్ మలై కు ప్రస్తుతం ఉన్న వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతిరోజు నడిచేలా రెగ్యులరైజేషన్ చేయాలి. వీరవాసరం, మించిలి, అత్తిలి రైల్వే స్టేషన్లలో అన్ని రైల్లూ ఆగేలా చర్యలు తీసుకోవాలి.పాలకొల్లు-భీమవరం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి పనులను



త్వరగా మొదలు పెట్టాలి.భద్రత దృష్ట్యా పాలకొల్లు రైల్వే స్టేషన్ లో ఆర్పిఎఫ్ సిబ్బందిని పెంచాలి.పెనుగొండ, మార్టేరు, కవిటం, జున్నూరు, ఆచంట, పెనుమదం ప్రయాణీకుల సౌకర్యార్థము అదనముగా ఈశాన్య ప్రవేశం మరియు నిష్క్రమణ ద్వారమును ఏర్పాటు చేయాలి.క్లీనింగ్, వాటర్ ఫిల్లింగ్ మరియు ట్రైన్లలో మెయింటైన్స్ కోసము అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలి. క్లీనింగ్ మెటీరియల్, ప్రయాణికులకు ఇచ్చే బెడ్ సీట్లు దుర్వినియోగం కాకుండా చూడాలి. పార్కింగ్, షెల్టర్ సౌకర్యాలు పెంచాలి.రేటు బోర్డులు, కంప్లైంట్ కాంటాక్ట్ డీటెయిల్స్ బోర్డులు ఏర్పాటు చేయాలి.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కుమార్ తో పాటుగా నర్సాపురం డి ఆర్ యు సి సి మెంబర్ పెద్దిరాజు కూడా పాల్గొనడం జరిగింది.ఈ విషయాలన్నీ డి ఆర్ ఎం, విజయవాడ తో చర్చించి నూతనముగా నర్సాపురం నుండి చెన్నైకు నూతనముగా వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు వేసినందుకు రైల్వే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కుమార్ కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కి, విజయవాడ రైల్వే డివిజన్ జిఎం కి, డిఆర?ం కి, ప్రతీ రోజు కృషి చేస్తున్న రైల్వే సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగిందని కుమార్ తెలిపారు.

# జగన్ పాదయాత్రపై టీడీపీ నేత ముత్యాల బాబ్జి ఘాటైన ప్రశ్నలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదిస్తున్న రెండోసారి పాదయాత్రపై టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తీవ్ర విమర్శలు గుప్పించారు. పాదయాత్ర ఉద్దేశం ఏమిటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును దోచుకొని దాచుకున్న వ్యవహారాలను సమర్థించుకోవడానికే ఈ పాదయాత్రా? అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి, ప్రజలను నడిరోడ్డుపై నిలబెట్టిన విషయాలను ప్రజలకు వివరించేందుకే జగన్ పాదయాత్ర చేస్తున్నారా? అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని సర్వనాశనం చేసిన బాధ్యత తనదేనని చెప్పేందుకే ఈ పాదయాత్రా?, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టించిన విషయం గురించి ప్రజలకు వివరణ ఇవ్వాలన్న ఉద్దేశమా? అని ప్రశ్నించారు.

2019-2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఆయా కాలనీల అభివృద్ధిని వెనక్కి నెట్టిన విషయాన్ని అంగీకరించేందుకే ఈ పాదయాత్రా?, అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు కావాల్సిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసి, ఎస్సీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అడ్డంకులు



సృష్టించిన విషయం గురించి సమాధానం చెబుతారా? అని ముత్యాల బాబ్జి ప్రశ్నించారు. రాజధాని అమరావతి కోసం ఉచితంగా భూములు ఇచ్చిన రైతులను అరెస్టు చేయించి, సంకెళ్లు వేసి జైలుకు పంపించిన చర్యలకు బాధ్యత వహించేందుకే ఈ పాదయాత్రా?, ఎస్సీల రక్షణ కోసం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అదే వర్గాలపై ప్రయోగించిన ప్రభుత్వం తమదేనని చెప్పుకునేందుకా? అని విమర్శించారు. రైతుల పొలం పాస్ పుస్తకాలపై తన ఫోటో ముద్రించి రైతుల మనోభావాలను దెబ్బతీసిన విషయం పట్ల జగన్ సమాధానం చెబుతారా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ అన్ని అంశాలపై ప్రజలకు ముందుగా సమాధానం చెప్పే ధైర్యం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఉందా? అని ముత్యాల బాబ్జి ప్రశ్నిస్తూ, పాదయాత్రకు ముందు ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకే ష్ 43వ జన్మదిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తొలుత భారీ కేకును కార్యకర్తలు నాయకుల సమక్షంలో కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించింది. నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలని తెలుగు తేజం తో ఆంధ్ర వని వెలుగొందాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ప్రారంభించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువకులు ఉత్సాహంగా వచ్చి



రక్తాన్ని 20 మంది ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తరచు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని అత్యవసర సమయంలో రక్తం కొరత వలన అనేకమంది మృతి చెందుతున్నారని అంతేకాకుండా రక్తహీనతతో బాధపడే వారికి తగిన గ్రూపు రక్తం దొరకడం చాలా కష్టంగా మారిన నేటి కాలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలుపగానే స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం వంటి మానవ అవసరాల పనులు చేపట్టడం ఎంతో విలువైనదని ప్రాణం విలువ వెలకట్టలేనిదని ప్రాణాలు నిలిపే ఇటువంటి కార్యక్రమాలు మునుముందు మరింత గా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణదాతలుగా ప్రతి ఒక్కరు నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ మండల అధ్యక్షులు ఓబిళ్ళ నేని రామారావు చౌదరి, ఎండి జహంగీర్, ఆకోజు నూక చారి, సొసైటీ చైర్మన్ చిట్టిబాబు, డైరెక్టర్ చంద్రయ్య, తుర్రం ముత్తయ్య, క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు, నాగ మంగ వేణి, మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, బొక్కిలి రాంబాబు, బిజెపి మండల అధ్యక్షుడు బట్ట లక్ష్మణరావు సుప్రజ, దాసరి చిట్టిబాబు. నామాల శ్రీనివాసరావు, గడ్డం సురేష్ చౌదరి ముత్యాల శ్రీరామ్, శీలం తమ్మయ్య కట్ట శంకర్, ప్రసంగి, ఎండి రియాజ్, జాఫర్, పొదిలి రామారావు అప్పల రాజు, శిబిరంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ స్పందన, శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ శేఖర్, హెడ్నర్స్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖలో 10 సంవత్సరాలు దాటిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వైద్య ఆరోగ్యశాఖలో 10 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఆదివాసి కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు ఎస్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోనీ వెలుగు కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ లో రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి కి రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారి యొక్క సమస్య లను సవినయంగా వివరించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. అందించిన వినతిపత్రంలో




ముఖ్య అంశాలు గత 10 సంవత్సరం ల నుండి ఆరోగ్య శేఖ లో చాలి చాలని జీతం తో కుటుంబ పోషణ కు, పిల్లలు చదువులుకు చాలా ఇబ్బంది పడుతూ జీవనం సాగిస్తున్నారనీ, అలాగే వయసు లు రిటైర్డ్ కు దగ్గర్లో వున్నారనీ, అందుకు 10 సంవత్సరాలు దాటినా వారిని రెగ్యులర్ చేయాలనీ, మిగిలిన వారికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్ బెన్ఫిట్స్ కల్పించాలని, అలాగే పీహెచ్సీ లో ఎల్డిసి లు, యూడిసి లను నియమించాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే కు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారని వారు వైద్య ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ సీత, ఎం ప్రియాంక, పి మీనా, కె సుబ్బమ్మ, ఎం శాంతి ప్రియా, డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్బంగా అన్నదానం




ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన సందర్భంగా శ్రీ సాయిబాబా ఆలయం వద్ద 30 మంది యాచకులకు మండల ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భద్రాచలం సొసైటీ పిఏసిఎస్ చైర్మన్ , సాయిబాబా ఆలయ సెక్రెటరీ అబ్బినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వర్ణభారతిలో సామూహిక అక్షరాభ్యాసం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కొవ్వూరు మండలం ధర్మవరంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ మరియు అక్షరాభ్యాస కార్యక్రమమును డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు మరియు ప్రిన్సిపల్ మేడం పద్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వయంగా పూజా కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన తల్లిదండ్రులు వారి చిన్నారులతో సరస్వతీదేవి పూజలో పాల్గొని అక్షరాభ్యాసం చేయించుకున్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న చిన్నారులకు యాజమాన్యం ఉచితంగా పలక, బలపం, పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఎంఈఓ నెహ్రు జి సరస్వతీ పూజలో పాల్గొని వారి మనవడు చెరుకూరి గౌతమ్ కృష్ణచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు అందరికీ స్కూలు డైరెక్టర్ రామకృష్ణ రాజు ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన సీపీఎం బృందం

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండలంలో నెలకొని ఉన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల సి పి ఎం బృందం నాయకులు, రేఖపల్లి గ్రామం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ లో శుక్రవారం వినతి పత్రాలను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని పెద్దమట్టపల్లి ఆర్అబి రోడ్డు నుండి నర్సింగపేట వరకు శంకుస్థా పన చేసి త్రవ్వి వదిలేసిన రోడ్డును నిర్మించాలని, ఈ రోడ్డు నిర్మాణం చేపట్టుటకు ది. 22.10.2020న శంకుస్థాపన చేసి ఉన్న రోడ్డును త్రవ్వి వదిలి వేసారని, నేటికి రోడ్డు నిర్మాణం చేపట్టలేదనీ అన్నారు. అలాగే అన్నవరం వాగుపై బ్రిడ్జి కూలిపోయి సుమారు 5 సంవత్సరాలు అయిందని, ఆ తర్వాత 70 లక్షల రూపాలయాలతో లో లెవల్ చప్టా నిర్మాణం చేపట్టారని, గతంలో వచ్చిన వర్షాల కారణంగా చప్టా కొట్టుకుపోయిందనీ, మండల కేంద్రానికి 40 గ్రామాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఉపయోగపడుతుందనీ వెంటనే ఈ వాగుపై హైలెవల్ బ్రిడ్జిని నిర్వహించాలని కోరారు. అదేవిధంగా రేఖపల్లి, సుద్దగూడెం నుండి తమ్మయ్యపేట మీదగా పెద్దమట్టపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి. కుందులూరు నుండి కొండపల్లి మీదగా తులసిపాక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి. వరద ఆర్థిక సహాయం మరియు పంట, ఇండ్ల నష్టపరిహారం ఇవ్వాలని, రేఖపల్లి, అన్నవరం, రెడ్డిగుంపు, ఉమ్మడివరం, గుర్రంపేట, నూతిగూడెం, చిన్నమట్టపల్లి, సున్నంవారిగూడెం మరియు తోటపల్లి (మొద్దులగూడెం), వి.ఆర్.పురం బి.సి కాలనీ గ్రామాలను మొదటి కాంటూరులో చేర్చి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సున్నం రాజులు, సోయం చిన్నబాబు, పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, పొడియం శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగుల సమస్యలు పరిష్కరించాలనీ ఎమ్మెల్యేకు వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండల పరిధిలోనీ వెలుగు ఆఫీస్ నందు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించగా, ఈ దర్బార్ లో ఏ ఎస్ డి ఎస్ సంస్థ నుండి దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్యేకు దివ్యంగుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా దివ్యంగుల కోఆర్డినేటర్ ఎన్ రవి మాట్లాడుతూ వికలాంగులు సకలాంగులు పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు మ్యారేజ్ అవార్డు ఇవ్వాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులు రిలీజ్ చేయాలని, ప్రస్తుతం వికలాంగుల సకలాంగులు పెళ్లి చేసుకున్న వారికి దరఖా స్తు విధానము ప్రవేశపెట్టాలని, తత్కాకాలిక సదరం సర్టిఫికెట్ పొందిన వారికి కాలపరిమితి ప్రకారం పెన్షన్ మంజూరు చేయాలని, 40 శాతం వైకల్యం ఉన్నవారికి బ్యాటరీ సైకిల్ ఇప్పించే విధంగా చూడాలని, బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, వీల్చరు ఉపకరణాల మంజూరు కొరకు చింతూ రులో క్యాంప్ ఏర్పాటు చేయించాలని, దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఫిలప్ చేయించాలనీ, ఒంటరి మహిళలకు 32 సం ల నుండి పెన్షన్ ఇప్పించాలనీ ఎమ్మెల్యే నీ కోరామని ఆయన తెలిపారు. ఎన్ ఫ్ కోఆర్డినేటర్ ముత్యాలరావు పాల్గొన్నారు.

# తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్

- యువతరానికి, తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి నారా లోకేష్.
- తన పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న యువ నాయకుడు లోకేష్.
- నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బండారు.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రావులపాలెం మండలంలో నిర్వహించిన వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతరానికి నారా లోకేష్ ఆశాజ్యోతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. శుక్రవారం బోడిపాలెం వంతెన సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, 41 మంది రక్తదానం చేశారు. అలాగే స్థానిక అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత నగదు బదిలీ విధానాన్ని ప్రతిపాదించారని, ఆ విధానం నేడు దేశవ్యాప్తంగా అమలవుతోందన్నారు. 2014-19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. 2019 తరువాత తెలుగు దేశం పార్టీ ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్లో నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారని, యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారని అన్నారు. 3132 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయడం ఆయన సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తిరుగులేని మెజారిటీతో గెలిచి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రిగా మెగా డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ నియామకాలు, విద్యార్థి కిట్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నారని చెప్పారు. దావోస్ పర్యటన ద్వారా పెట్టుబడులు ఆకర్షించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం గౌతమీ నది ఇసుకలో నారా లోకేష్?కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాండ్ ఆర్ట్ రూపొందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## కలెక్టర్ అర్.మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-సఖినేటిపల్లి

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం సంప్రదాయబద్ధంగా, భక్తిమయంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా వించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహణ ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు భక్తుల సౌకర్యార్థం కల్పించాల్సిన వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ విశిష్టత పెరగడంతో భక్తుల తాకిడి కూడా ప్రతి ఏడాది పెరుగుతోందని ఆ దిశగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. గతంలో ఉత్పన్నమైన సమస్యలు మరల పునరావృతం కాకుండా అప్రమత్తంగా వివరించాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాలలో ఎటువంటి గ్యాప్ లకు తావు ఇవ్వకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ పవిత్రోత్సవంలో భక్తుల సౌకర్యం, భద్రత, సౌలభ్యం ప్రధానంగా ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. ఈ పవిత్రోత్సవంలో భక్తుల సౌకర్యం, భద్రత, సౌలభ్యం దర్శన ఏర్పాట్లు భక్తుల సౌకర్యా ర్థం తాత్కాలిక శిబిరాలు, తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలు. వంటి వసతులు కల్పించాలన్నారు. రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ. భద్రత, అగ్ని ప్రమాద నివారణ, సీసీటీవీ నియంత్రణ. విద్యుత్, నీటి సరఫరా, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దివ్య మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగేలా సహకరించాల న్నారు. అందరి సానుకూల సూచనలు, సహకారం ద్వారా ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వ హించాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ఆలయాన్ని సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం పాతరథాన్ని, ఆర్డబ్ల్యూఎస్ చెరువును పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ



క్షేత్రం నవ నరసింహ క్షేత్రాలలో ఒకటని, ప్రధాన దేవత విగ్రహం పశ్చిమ దిశ వైపు ముఖం వైపు తిరిగి ఉండటం విశిష్టత అన్నారు సుదర్శన చక్రాన్ని కడిగిన చక్రతీర్థం స్థానికంగా ఉందని. ఈ తీర్థంలో స్నానం చేస్తే పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకమన్నారు. రథసప్తమి నుండి మాఘ పౌర్ణమి వరకు దివ్య కళ్యాణోత్సవాలు జరుగుతాయన్నారు. సుమారు తొమ్మిది రోజులు పాటు భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారని 1350 మంది పోలీసులు శాంతిభద్రతలు పరిరక్షించాలన్నారు. అన్నదాన సత్రాలు భక్తులందరికీ ఉచితంగా భోజన వసతి కల్పిస్తాయన్నారు. కళ్యా ణాన్ని భక్తులు కన్నులారా వీక్షించేలా తాత్కాలిక పందిళ్ళు సిట్టింగ్ ఏర్పాట్లు ఎల?డి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కల్యాణోత్సవాన్ని దర్శిస్తే వివాహ సంబంధిత సమస్యలు తొలగుతాయనీ,కుటుంబ శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో, అగ్ని సాక్షిగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం నిర్వహిస్తారన్నారు. లక్షలాది మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి హాజ రవుతారన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 1.85 కోర్స్ తో రోడ్స్ ను రాబోవు స్వామి రథోత్సవంకు బైపాస్ రోడ్ నిర్మించడం వల్ల తొక్కిసలాట లేకుండా ఉపయోగ పడుతుందని జుజు రామ కృష్ణ రెడ్డి తెలిపారు. సుమారు 20 రికార్డు స్థాయిలో నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి ఆర్డీవో కే. మాధవి దేవాదాయ ధర్మా దాయ శాఖ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ, ధర్మ కర్తల మండలీ సభ్యులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు కోసం ఎస్టియు పోరుబాట



ప్రజాభూమి ,ఎన్ పి కుంట

కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు కానీ సందర్భంగా వాటి అమలు కోసం దశలవారీ పోరాటానికి పిలుపునిచ్చామని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈరోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాది ఉద్యోగి పక్షపాతి ప్రభుత్వం అంటూ ఎన్నికల మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక రకాలైన హామీలను ప్రకటించి అందలమెక్కిన తర్వాత హామీల అమలుపై మీనమేషాలు లెక్కించటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రెండున్నర సంవత్సరాలు ఆలస్యమవుతున్న 12వ పిఆర్సి కమిటీని ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం ఏమిటని, వెంటనే పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానం తీసుకొస్తామని ఎన్నికల హామీగా చెప్పి ఉన్నారని వెంటనే మెరుగైన పెన్షన్ విధానం వైపు అడుగులు వేయాలని లేని పక్షంలో పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో పునరుద్ధరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం క్రిందికి తీసుకొచ్చాయని తక్షణం రాష్ట్ర పరిధిలోని 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పెన్షన్ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యమవుతున్నాయని వారికి పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ మొదటి దశగా జనవరి 30న మండల తహసిల్దార్ కు పత్రాలు సమర్పించడం, రెండవ దశలో ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం, మూడవ దశలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యమ కార్యాచరణలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్, శివయ్య, వెంకట్రామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకర్, ముషీర్ అహమ్మద్, రమణయ్య, రామ్మోహన్, పూర్ణానంద రెడ్డి, హబీబుల్లా, లాలూ సాబ్, కలందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంది కొనుగోలు ప్రక్రియ కొరకు రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోండి



ప్రజా భూమి, ఎన్ పి కుంట

కంది కొనుగోలు ప్రక్రియ కొరకు రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ఖరీఫ్ 2025 సంబంధించి కంది పంట సాగు చేసి ఉండి ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు అందరూ తప్పకుండా సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుకు గిట్టుబాటు అయ్యే విధంగా కనీస మద్దతు ధర క్వింటాలు 8000 రూపాయలతో ఎఫ్ పి ఓ సంస్థల ద్వారా రైతులు దగ్గర నుండి కొనుగోలు చేస్తారు. అంతేకానీ బయట మార్కెట్లో అతి తక్కువ ధరకు అమ్మి రైతులకు నష్టపోకూడదని వారు సూచించారు. మండలంలో దాదాపు 290 ఎకరాలు కంది పంట సాగు చేశారని వారు తెలిపారు. అలాగే ఈ పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు.



## రిషి విద్యాలయంలో వసంత పంచమి వేడుకల్లో అక్షరాభ్యాసం, వెల్ బేబీ షో -- చిన్నారులకు బహుమతులు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయం నందు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రిషి విద్యాలయలో అక్షరాభ్యాస కార్యక్రమం వెల్ బేబీ షోను కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. వసంత పంచమి ప్రాముఖ్యతను, విద్యారంభంలో అక్షరాభ్యాసం యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటు సంస్కారాలు కూడా పిల్లల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని సి ఏ ఓ రవీంద్ర తెలిపారు. పాఠశాలకు హాజరైన చిన్నారులందరికీ ప్రిన్సిపల్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వెల్ బేబీ షోలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ కాంప్లిమెంటరీ బహుమతులు అందజేశారు. ఏఓ రంగారెడ్డి వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో ఆనందోత్సాహాలతో విజయవంతంగా ముగిసింది.

## కాకతీయ విద్యానికేతన్ నందు ఘనంగా వసంత పంచమి వేడుకలు




ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుక్రవారం పాఠశాల ఆవరణంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాస్త్రీయంగా పూజారితో ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు.



అనంతరం చిన్న పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రుల సమక్షంలో తొలిసారి అక్షరాభ్యాసం నిర్వహించి, వారికి ఉపయుక్తకరమైన విద్యాసామాగ్రిని పాఠశాల తరఫున కరస్పాండెంట్ నిర్మలాదేవి డైరెక్టర్ శెట్టిపి పద్మ ,శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాఘమాసంలో శుక్లపక్షంలో ఐదవ రోజున వసంత పంచమి జరుపుకుంటాం ఇందులో భాగంగా కాకతీయ విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో ఈరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జ్ఞానము, విద్య, కలల దేవత ,అయిన సరస్వతి దేవిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా పూజ నిర్వహించి సరస్వతి దేవి కృపా కటాక్షాలు విద్యార్థిని విద్యార్థులకు ఉండాలని విద్యార్థులు ఇష్టపడి కష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలా దేవితో పాటు డైరెక్టర్లు శెట్టిపి పద్మ , శెట్టి సూర్య ప్రకాష్ రెడ్డి, అక్షరాభ్యాసం చేస్తున్న పిల్లలు వారి తల్లిదండ్రులు, కాకతీయ విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి

### గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రీసర్వే పనులను వేగవంతం చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే పథకం కింద చేపట్టిన రీసర్వే పనులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊబిచర్ల గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఊబిచర్లలో 4,966 ఎకరాల భూమి ఉండగా, పట్టా భూమి 2,730 ఎకరాలు ఉండగా, మిగతాది ప్రభుత్వ భూమిగా ఉంది. ఇందులో భాగంగా రీసర్వే పనులను పరిశీలించి గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులు జారీ చేశారా అంటూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా చేయగా, నోటీసులు జారీ చేయడం జరిగిందని రైతులు తెలియజేశారు. ఇందులో భాగంగా పలువురి రైతుల పొజిషన్ తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో సర్వేనెంబర్ 56ను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లేవనెత్తిన సందేహాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పనులను సజావుగా నిర్వహించేందుకు రైతులంతా తగిన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ కోరారు. గ్రామ సర్వేయర్లు సజావుగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో వెట్రైజేషన్, వ్యాలిడేషన్ ను ఏ విధంగా చేస్తున్నారో కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లనాయక్, తహసీల్దార్ పుణ్యవతి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ల టీం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న నాయకుడు నారా లోకేష్

- ప్రజలంతా ఆయనపై విశ్వాసంతో ఉన్నారు.. పరిటాల శ్రీరామ్
- ధర్మవరంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు
- సేవా కార్యక్రమాలు, సంబరాలతో సాగిన వేడుకలు








ప్రజా భూమి, ధర్మవరం

వినాశక పాలన నుంచి.. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి కార్యాలయం వద్ద పేదలకు ఉచిత అల్పాహార విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయంలో కూడా పెద్ద ఎత్తున వేడుకలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మంత్రి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అన్న క్యాంటీన్ వద్ద పరిటాల శ్రీరామ్ పేదల మధ్య లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. అలాగే రెండు అన్న క్యాంటీన్లలో పేదలకు మిఠాయిలు పంచడంతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒక నాయకుని జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఘనంగా జరుపుకుంటున్నారంటే ఆయన జనంలో ఎంత మంచి పేరు సంపాదించుకున్నారన్నది అర్థమవుతోందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా టిడిపిని అధికారంలోకి తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని.. ఆయనతో పాటు కలిసి నడవడానికి రాష్ట్రంలో యువత అంతా సిద్ధంగా ఉందని శ్రీరామ్ అన్నారు.....

## మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### -ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలి --జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్







ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన యువత ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శుక్రవారం హిందూపురంలో పెద్ద ఎత్తున యువత, పట్టణ ప్రజలు, ప్రముఖులుతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ర్యాలీలో డిఎస్పీ మహేష్ తో పాటు హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ప్రభుత్వాసుపత్రి మానసిక వైద్యనిపుణులు డాక్టర్ జీవన పాల్గొన్నారు. ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం స్థానిక కంచి కామాక్షి కళ్యాణమండపంలో జరిగిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం భవిష్యత్తును అంధకారంగా మారుస్తుందని, మరి ముఖ్యంగా యువత భవితను అధోగతి పాలు చేస్తుందని, యువత మేలుకో... డ్రగ్స్ మానుకో అంటూ సూచించారు. యువతను మత్తు పదార్థాల మాయజాలం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవారిచే లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వాడకం దారులను సమాజంలో చిన్నచూపు, కుటుంబంలో కలహాలు, తమ ఉజ్వలమైన భవిష్యత్తు కూడా నాశనం చేసుకుంటారన్నారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ తోడుగా ఉంటూ గంజాయి లేని సత్యసాయి జిల్లా చేయడానికి సహకరించాలని కోరారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని, ఎవ్వరూ "డ్రగ్స్ వాడవద్దు" అనే సందేశం ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమం హిందూపురంలో నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో డ్రగ్స్ వాడకం పై కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాల చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ బానిసలై ఎంతోమంది కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని తెలియజేశారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చిన్నచిన్న అలవాటు లాగే మనిషి జీవితాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయని తెలియజేశారు. ప్రస్తుతం ఎక్కువగా మాదకద్రవ్యాల వాడకం వల్లనే ఎక్కువ నేరాలు జరుగుతుండటం బాధాకరమన్నారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వారిలో అవగాహన పెంచాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి కుటుంబాన్ని కాపాడుకోవాలని మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. యుక్త వయసులో క్రమశిక్షణతో ఉన్న వ్యక్తులే జీవితంలో మంచి స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. యుక్త వయసులో చెడు అలవాట్లకు లోనైతే వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు. గంజాయి, డ్రగ్స్ వాడకం, అమ్మడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అమ్ముతూ, వాడుతూ పట్టుబడి, నేరం రుజువు ఐతే 10 నుంచి 20 సంవత్సరాల వరకు శిక్ష పడుతుందన్నారు. పట్టుబడిన గంజాయి పరిమాణాన్ని బట్టి శిక్ష ఖరారవుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి వాడుతున్నట్లు తెలిస్తే 1972, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ చేయి,చేయి కలిపి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డాక్టర్ జీవన మాట్లాడుతూ, తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి పిల్లల పట్ల ప్రేమగా వ్యవహరించాలన్నారు. ఇలా చేయడం వల్ల వారి ప్రేమ పిల్లల పట్ల మత్తుగా ఉంటుందని, వారికి మరో మత్తు అవసరం లేదన్నారు. పిల్లలు తల్లిదండ్రుల వద్ద అధికంగా ఉంటారని, విద్యార్థులను గమనిస్తూ మంచి మార్గంలో నడిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లవచ్చని తెలియజేశారు. అనంతరం డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై వీడియోల రూపంలో విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాంచజన్యలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రజాభూమి,హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పి ఎన్ శ్రీనివాసులు వేడుకలను ప్రారంభించారు. చదువుల తల్లి సరస్వతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, పనినే దైవంగా భావించి ప్రతి పని ప్రారంభించినప్పుడు దైవ పూజతో మొదలుపెట్టడం ఆచారంగా వస్తోందని చెప్పారు. విద్యాభ్యాసం అక్షరాభ్యాసంతో జీవం పోసుకుంటుందని పేర్కొన్నారు. సరస్వతీ దేవి విద్యకు ప్రతిరూపమని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ, ఆసక్తి, అకుంఠిత దీక్షతో కష్టపడి చదువుకున్నప్పుడే అత్యున్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. మార్చి నెలలో జరగే పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరంలో కూడా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను పాఠశాల యాజమాన్యం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్ నందకుమార్, హెచ్?ం గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్, సూపరిండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### మంత్రి లోకేష్ రాజకీయంగా బీసీలకు సముచిత స్థానం ఇవ్వాలి .. బీసీ మహిళ అధ్యక్షురాలు సుంకారపు జయ శ్రీ



ప్రజా భూమి, ధర్మవరం

యువగళం పాదయాత్రతో టిడిపిను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని బీసీ మహిళ అధ్యక్షురాలు సుంకారపు జయ శ్రీ అన్నారు. ధర్మవరంలో శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను సుంకారపు జయ శ్రీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రిగా గెలుపొంది రాష్ట్రానికి సేవలందించాలని అన్నారు. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి సముచిత స్థానం ఇవ్వాలని మంత్రి లోకేష్‌ను కోరారు. రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నారు. నారా లోకేష్ బీసీలను గుర్తించి రాజకీయంగా ఎదుగుదలకు తోరపడాలన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళా అధ్యక్షురాలు సుంకారపు జయ శ్రీ, గద్దం పార్థసారథి, శ్రీరాములు, తిరుపతయ్య, గోగుల రవి, ఎం నారాయణస్వామి, వై ఆంజనేయులు, యు సంజీవ్, ఎన్ అరుణ పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శనివారం 24 జనవరి 2025

# భాకరాపేటలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, సిద్దవటం



రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదేశాలమేరకు రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రామ చంద్రయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడుగా ఐ.టి, విద్యాశాఖ మంత్రిగా తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్న లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో వుండాలని మరిన్ని వున్నత పదవులను అధిరోహించి గొప్ప నాయకుడిగా నిలవాలని ఆకాంక్షిస్తూ భగవంతుని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మాజీ మండల అధ్యక్షులు కట్ట నారాయణ, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ మోహన్ నాయుడు,మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సుధా మురళి,పార్లమెంట్ వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, ముమ్మడిగుంటపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అనే లక్ష్మీనారాయణ ,మండల టిడిపి నాయకులు పుత్తా బాలయ్య,మాజీ వార్డ్ సభ్యులు పుత్తా ఎల్లయ్య పుత్తా చలపతి,మైనారిటీ నేత సత్తార్ బాషా,బిసి నేత శ్రీరాందాస్ లీలాకృష్ణయ్య, యువనాయకుడు అవ్వారు రవిశంకర్, పార్లమెంట్ తెలుగు యువత నాయకుడు పుత్తా సుధీర్, వార్డ్ సభ్యులు సామల చెంగయ్య, రావుల సుబ్బారెడ్డి, మండల ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు హరి, ఐటిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగమునయ్య, మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్రబాబు,సిద్దవటం మండల టిడిపి నాయకుడు పుత్తా శివానంద, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర కాదు కదా.. పొర్లు దండాలు పెట్టిన జగన్ సీఎం కాలేడు

## జగన్ కు రాజకీయ సమాధి ఇక ఖాయం - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పాదయాత్ర కాదు కదా, పొర్లు దండాలు పెట్టిన జగన్ ఇంక సీఎం కాలేడు అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి అన్నారు శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత జగన్ పై విరుచుకుపడుతూ జగన్ ఒకటిన్నర సంవత్సరం తర్వాత తాను రాష్ట్రంలో పాదయాత్ర చేస్తానని, ప్రజల్లో మమేకం అవుతానని, ప్రజా సమస్యలు తెలుసు కుంటానని గోదావరి జిల్లాలో వారి కార్యక ర్తలతో చెప్పాడని, పొర్లు దండాలు పెట్టిన జగన్ సీఎం కాలేడు అన్నా రు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరదాల చాటున, ఎలుక బొక్కలో ఎలుక దాక్కున్నట్టు దాక్కుని, ఐదు సంవత్సరాలు ఏ కార్యకర్తకు గాని ప్రజలకు గాని కనిపించలేదన్నారు. అదేవిధంగా తన తండ్రి తర్వాత తండ్రంతటి వాడు తన సొంత చిన్నాన్నను మధ్యరాత్రిలో నిద్రలేపి అత్యంత క్రూరంగా హతమార్చిన ఆ విషయాలన్నీ కూడా ఆయన పాదయాత్రలో ప్రజలకు చెప్పాలన్నారు. గత ఎన్నికలలో ఆయన పరిపాలనా దక్షతను చూసే ప్రజలు 11 సీట్లతో పంగనామాలు పెట్టడం జరిగిందనీ, ఈసారి ఆ రెండు పంగనామాలు కూడా ఉండవన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ రాయలసీమ కే కాకుండా యావత్ రాష్ట్రానికి ఇచ్చారనీ గుర్తు చేశారు. కానీ జగన్ హయాంలో డ్రిప్పును పూర్తిగా రద్దు చేశారన్నారు. అలాగే అమరావతి రాజధానికి 33 వేల ఎకరాలు అవసరమని ఆనాడు అసెంబ్లీలో సన్నాయి నొక్కులు నొక్కిన ఇదే జగన్, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారన్నారు. నిజంగా జగన్‌కు ధైర్యముంటే, మొనగాడైతే అసెంబ్లీలోకి వెళ్లి ప్రజా సమస్యల పైన చర్చించి, అప్పుడే అతనికి పాదయాత్ర చేసే అర్హత వస్తుంద న్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్రం వాయువేగంతో ముందుకు పోతా ఉందని, దావోస్ లాంటి ప్రాంతాల్లో మైనస్ 10 డిగ్రీల చలిలో కూడా పెట్టుబడుల కోసం చంద్రబాబు,లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుడు జన్మించిన రోజున నీ గురించి మాట్లాడటం నాకే సిగ్గుకరంగా ఉందని, చంద్రబాబు నాయుడి కాలి గోటికి కూడా సమానం కావు అని, నక్కెక్కడ నాగలోకమెక్కడ? ప్రజలు 2019లో చేసిన పొరపాటుకు ప్రాయశ్చిత్తం చేసుకున్నారని, జగన్ రాజకీయ సమాధి ఇక ఖాయం అని ఆయన జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు పీఎం స్వనిధి ఒక వరం

ప్రజాభూమి,పులివెందుల



పీఎం స్వనిది చిరు వ్యాపారస్తులకు ఒక గొప్ప వరమని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు అన్నారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పిఎం స్వనిది2.0 లబ్దిదారులకు మంజూరైన రుణాల చెక్కులు,క్రెడిట్ కార్డుల పంపి ణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం స్వనిది 2.0 చిరు వ్యాపారు లకు ఎంతో మేలు జరుగుతుందని మొదటి విడత 15000 రూపాయలు,రెండో విడత 25000, మూడో విడత 50వేల రూపాయలు రుణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. అలాగే క్రెడిట్ కార్డు ద్వారా రూ 10, 000 నుంచి 30 వేల రూపాయల వరకు తీసుకోవచ్చన్నారు. ఇంకా ఈ పథకం క్రింద నమోదు చేసుకొని వాళ్ళు కూడా అందరిని ఈ పథకం అమలు జరిగే విధంగా చూడవలెనని తెలియజేసారు.ఈ పథకం క్రింద రుణాల మంజూరుతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సంక్షేమ పథకాలను వీధి,విక్రయ దారుల యొక్క కుటుంబ సభ్యులకు సోషియో ఎకనామిక్ సర్వే ద్వారా అమలు చేయబడునని తెలియజేసారు. ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమములో మునిసిపల్ మేనేజర్ ముని కుమార్, కెనర బ్యాంకు కృష్ణ చైతన్య, మేనేజర్ స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మోహన్ కృష్ణ, మెప్మా సిబ్బంది, విధి విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలను పాటించి ప్రమాదాలను నిర్మూలించాలి

ప్రజాభూమి,పులివెందుల




ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ హాజీవల్లిలు అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కళాశా లలో 37వ జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సిబ్బందికి రోడ్డు ప్రమాదా లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఏపీ కార్లర్ ఏవో శివ ప్రసాద్, వ్యవసాయ ప్రధాన రమణ రావు లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రోడ్డు భద్రత నియమాలు పాటించక పోవడం తో ఎన్నో ప్రమాదాలు సంభవించాయని ఎంతో మంది మృతి చెందారన్నారు. వాతావరణ పరిస్థి తుల వల్ల కలిగే వివిధ రకాల ప్రమాదాలు జరుగు తాయన్నారు. జాగ్రత్తలు వహించి వాహనాలు నడిపితే క్షేమంగా గమ్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతుంటారని అలా నడపడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే తల్లి దండ్రుల ఆశలు అడియాశలైతాయన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు వాహనాలు సంబంధించిన రికార్డులు లైసెన్సులు తప్పక కలిగి ఉండాలన్నారు. ఈ కార్యాలయంలో మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదానము, పండ్లు పంపిణీ

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ అంధుల ఆశ్రమంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77వ జయంతి వేడుకలను జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగా ధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, వైయస్సార్ చారి ట్రబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి, దేరంగులచంద్రమౌళి లు హాజరై అంధులకు మాంసాహారం తో కూడిన అన్నదాన్ని వడ్డించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈసీ గంగిరెడ్డి జయంతి కేకును వారు కట్ చేసి అంధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77 వ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణం, పార్నపల్లి రోడ్ లోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా వైద్య రంగంలో పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్మరణీయం అన్నారు.అనంతరం మానసిక వికలాం గులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మం లో ఆశ్రమం నిర్వాహకులు జనార్దన్ రెడ్డి, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు

## అనాధ వృద్ధుల మధ్య మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె




తెలుగుదేశం పార్టీ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అనాధ వృద్దులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అలాగే మంత్రి లోకేష్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, పురుషోత్తంరెడ్డి, మల్లారెడ్డి, ప్రకాష్, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్త వీరాంజనేయ స్వామి సన్నిధిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

ప్రజాభూమి, సిద్దవటం



సిద్దవటం మండలం కొత్త, మాధవరం 1,2,3 వార్డులో వెలసిన శ్రీ భక్త వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం మరియు ఆదివారం రథసప్తమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు అఖండ దీపారాధన వెలిగించి హరేరామ హరేక్రిష్ణ రామ నామంతో ఆదివారం ఉదయం 6 గంటల వరకు అఖండ భజన జరుగుతుందని తెలిపారు. ఆదివారం రథసప్తమి సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు జరుగుతాయని మధ్యాహ్నం 12 గంటలకు గొప్ప అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందని అనంతరం సాయంత్రం 6గంటలకు స్వామి వారి గ్రామట్టత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించి మెరవణి ఉత్సవంలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షములు పొందాలని హనుమాన్ యూత్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో షష్ఠి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి షష్ఠి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ అర్చకులు శేషగిరిరావు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం, మంత్రాపుష్పం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన సరస్వతీ దేవి వసంత పంచమి పూజలు,గణపతి పూజ, నవగ్రహ పూజ, తదితర విశేష పూజలు నిర్వహిమన్నారు. శనివారం (నేడు) షష్ఠి పురస్కరించుకుని స్వామి అమ్మవార్లను వెండి కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. పట్టణ పురవీధుల్లో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించనున్నారు. గ్రామోత్సవంలో మంగళ వాయిద్యాలు, కోలాటం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, వేంపల్లె మాజీ ఇంచార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన స్వచ్ఛంద సేవా సంస్థ

ప్రజాభూమి, సిద్దవటం



సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ లోని రామక్రిష్ణాపురం గ్రామంలో నివసించే చల్లా వెంకటసుబ్బయ్య జనవరి 2వతేదీన పశువులను తప్పించబోయి తను రైలు ప్రమాదానికి గురి కావడంతో కుడికాలు పాదం, చేతి వేళ్ళు తొలగించారు అయితే కూలిపని చేసుకుని బ్రతికే వారు హాస్పిటల్లో దాదాపు లక్ష రూపాయలు ఖర్చు చేసి భర్తను చూసుకుంటూ భార్య గంగ కూడా ఇంటికే పరిమితం కావడంతో పూట గడవడానికి కూడా ఇబ్బంది పడుతూ మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా వారు మానవత్వంతో స్పందించి ఇటీవల 12700 రూపాయల నగదును వెంకటసుబ్బయ్య వైద్య ఖర్చుల నిమిత్తం మరియు 7000 వేల రూపాయల విలువగల బియ్యం, ఉప్పు, పప్పు, నూనె లాంటి నిత్యావసర సరుకులను బాధిత సభ్యులకు అందచేయడం జరిగింది అందులో భాగంగా శుక్రవారం మరొక 3వేల రూపాయల నగదును బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి మానవత్వంతో స్పందించి సహకరించిన దాతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డాక్టర్ లక్ష్మినారాయణ, సామల చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుప్పాల వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, సిద్దవటం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో, ఉపాధ్యాయులకు, పేరెంట్స్ కు మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో లోకేష్ బాబు ముందడుగు వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు, పెట్టుబడులకు కృషి చేస్తూ,యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఒకపక్క ప్రజలకు సేవ చేస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేందుకు లోకేష్ బాబుకు భగవంతుడు మరింత శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాధించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## - కార్యకర్తల మధ్య కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఐటి, విద్యాశాఖ ల మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్టి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్, కొండ్రాయుడు, వెంకటస్వామి, బాలకృష్ణా రెడ్డి, ఫయాజ్, జబిబుల్లా, శ్రీను, డక్కా రమేష్, పీరాసాహెబ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విబి జి రామ్ జీ చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం నే అమలుపరచాలి

## కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురం మండలం గురుజాలలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి సింహాద్రిపురం మండల పార్టీ అధ్యక్షుడు వైయస్ హర్ష రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల ఖాధర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబులతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం అమలు పరచాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూ ర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించ లేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన వైఎస్ భారతి రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మామ, ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైఎస్సార్ బరియల్ గ్రౌండ్ లో ఉన్న ఈసీ గంగిరెడ్డి సమాధి వద్ద వైఎస్ భారతి రెడ్డి,ఈసీ దినేష్ రెడ్డి,ఈసి సుగుణమ్మ లు కుటుంబ సభ్యులతో కలిసి పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం చర్చ్ ఫాదర్ లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ లో వైయస్ భారతి రెడ్డి, మున్సిపాల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, ఈసీ దినేష్ రెడ్డి వైకాపా నాయకు లతో కలసి ఈసీ గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర వైకాపా నూరు భాషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూల్, చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, వైకాపా నాయకులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా బృహత్తర రక్తదాన శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐ.టి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, నేడు వెంకటగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన "మెగా రక్తదాన శిబిరాన్ని" శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ భావి భారత నాయకులు, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే శ్రీ నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళు వర్ధిల్లాలని ఆ దేవదేవుడైన వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ, లోకేష్ ఎంతో కృషి చేసి విదేశాల నుండి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతను, కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రక్తదాతలకు పండ్ల రసాలు అందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు నారా లోకేష్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి కోర్టుకు హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటీ వద్దనున్న కౌటింగ్ సెంటర్ వద్ద జరిగిన గొడవల్లో అక్రమంగా 36 మంది వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టడం, అదే కెసులో 37వ నిందితునిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చేర్చడం అందరికీ తెలిసిందే. అక్రమంగా పెట్టిన ఆ కేసులో జరిగే వాయిదాలకు న్యాయస్థానం ముందు హాజరు కావడం న్యాయ మూర్తి మరో సారి కేసును వాయిదా వేయడంతో అక్కడ నుంచి వెనుదిరిగారు. అనంతరం కోర్టు బయట మోహిత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా పెట్టిన కేసులో తనతో పాటు 37 మంది కోర్టుకు రావాల్సి వచ్చిందని, ప్రతిపక్షంలో ఇలాంటి అక్రమ కేసులు ఎదుర్కోక తప్పదన్నారు. తనతోపాటు కోర్టుకు వచ్చిన వారందరికీ ధైర్యం చెప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందరికీ అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

## నేడు ముఖ్యమంత్రి రాక !

### -ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా నేడు నగరి పట్టణానికి విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా శనివారం ఉ.11.20 గం.లకు నగరి పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం ఉ.11.30 గం.లకు శాప్ స్పోర్ట్స్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన ప్రజా వేదిక చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. అనంతరం మ.1.50 గం. లకు నగరి పట్టణం లోని బాలురు, బాలికల ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను పరిశీలిస్తారన్నారు. తదుపరి మ.2.15 గం.లకు నగరి ఏరియా ఆసుపత్రి చేరుకుని ప్రజలతో సంభాషిస్తారన్నారు. అనంతరం మ.2.40 గం.లకు జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ సమావేశంలో పాల్గొని మ.3.55 గం.లకు హెలిప్యాడ్ నుండి ఉండవల్లికి తిరుగు ప్రయాణం అవుతారన్నారు.

## వీధి వ్యాపారులకు అండగా మన కూటమి ప్రభుత్వం

### - ఆర్థిక భరోసా కల్పిస్తూ రుణాల పంపిణీ!



ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పార్టీ కార్యాలయంలో వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రధాన మంత్రి స్వనిధి పథకం ద్వారా 267 మంది వీధి విక్రయదారులకు రూ. 51 లక్షల విలువైన బ్యాంకు



రుణాలను శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయి. ఈ రుణాలపై బ్యాంకు వారు 12% వడ్డీ విధిస్తే, అందులో 7% కేంద్ర ప్రభుత్వమే సబ్సిడీగా భరిస్తుంది. అంటే లబ్ధిదారులు కేవలం 5% వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే, భవిష్యత్తులో రూ. 20,000 నుండి రూ. 50,000 వరకు అధిక రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ గంగోడు నాగేశ్వరరావు, నియోజకవర్గం బీజేపీ కన్వీనర్, మున్సిపల్ కమిషనర్, ఏఎంసి ఛైర్మన్, పట్టణ, రూరల్ అధ్యక్షులు, రాష్ట్ర, నియోజకవర్గం నామినేటెడ్ సభ్యులు, పిఏసిఎస్ అధ్యక్షులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు మహిళా నాయకురాలు, మహిళా లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

## ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - చిన్నగొట్టిగల్లు

తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో భాకరాపేటలో తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేశారు ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ లో నర్సింగ్ విద్యార్థులకు సింపోజియం




ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మైక్రోబయాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విద్యా ప్రణాళిక ప్రకారం హాస్పిటల్ ఇన్ఫెక్షన్ నియంత్రణ మరియు భద్రత నర్సింగ్ వృత్తికి దాని ప్రాముఖ్యత అనే అంశంపై రెండు రోజుల పాటు అనగా జనవరి 23, 24వ తేదీలలో జరుగుతున్న 'సింపోజియం' లో మొదటి రోజులో భాగంగా శ్రీ పద్మావతి ఆడిటోరియం ఓపి.డి. బ్లాక్ నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. ముఖ్య అతిథిగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.వెంకటరమణ, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డా. జయప్రద, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి సునీత, నర్సింగ్ కాలేజీ అధ్యాపకులు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం



ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సింగ్ వృత్తి మహోన్నతమైనదని, నర్సింగ్ వృత్తి దైవత్వంతో కూడుకున్నదని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్వచ్ఛంద సేవకురాలిగా సమాజానికి నర్సింగ్ సేవలందించి వృత్తికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టారని పేర్కొన్నారు. లింగ వివక్షకు తావులేకుండా మహిళలతో పాటు, పురుషులకు నర్సింగ్ విద్యను స్విమ్స్ నర్సింగ్ కళాశాలలో భోధించడం అభినందనీయమన్నారు.



కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా. సుధారాణి మాట్లాడుతూ విద్యార్థులచే నర్సింగ్ ప్రతిజ్ఞను చేయించి, రోగుల ఆరోగ్యాన్ని సంరక్షించే ముఖ్యమైన బాధ్యత నర్సులపై వుంటుందని పేర్కొన్నారు. బియస్సీ నర్సింగ్ విద్యార్థులచే విద్యార్థులలో వృత్తిపరమైన నిబద్ధత పెరగడానికి సాంప్రదాయపరముగా చేయవలసిన దీప ప్రజ్వలనను చేయించారు. స్విమ్స్ మైక్రోబయాలజీ విభాగపు వైద్యులు డా.మౌనిక, డా. యామిని, డా. ప్రియా. డా. జోషి సౌమ్య, డా. హరిణి, రెడ్డెమ్మ సాధారణ ఆరోగ్య సంరక్షణ సంబంధిత రంగంలో చేతుల పరిశుభ్రత, క్రిమిసంహారక మరియు స్టెరిలైజేషన్ పద్ధతులు, నమూనాల సేకరణ మరియు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, యాంటీ బయోటిక్ స్టీవార్డ్ షిప్, ఎంఆరస. ఎండిఆర్ ఓ, నివారణ వివిధ రకాల పిపీల వినియోగం గురించి అనే అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రెండవ రోజున స్విమ్స్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ డా.శోభారాణి, డా. హేమలత, మరియు నెల్లూరు నారాయణ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుండి కాంత భద్రత ప్రోటోకాల్ యొక్క అనువార్తనం, వృత్తిపరమైన ప్రమాదాల నివారణ, ఉద్యోగుల భద్రత సూచిక రోగి భద్రత ఆడిట్ ప్రక్రియ సంఘటన మరియు ప్రతికూల సంఘటనల విశ్లేషన అనే అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నారు. కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా. సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సిబ్బంది మరియు మైక్రోబయాలజీ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### - ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని




ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను చంద్రగిరి నియోజకవర్గంలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా చంద్రగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ అరుణ, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మీడియాతో మాట్లాడుతూ నందమూరి తారక రామారావు కి తగ్గ మనవడిగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు తగ్గ తనయుడిగా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఐటీ వ్యవస్థను పటిష్టం చేయడంలో, బహుళజాతి కంపెనీలను ఆకర్షించడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థలో ఆయన తీసుకొస్తున్న మార్పులు సామాన్య కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరడానికి దోహదపడతాయని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ భర్తీకి శ్రీకారం చుట్టిందని నాని గుర్తుచేశారు. అలాగే పోలీస్ శాఖలో 15 వేల పైచిలుకు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ద్వారా నిరుద్యోగ యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి దిశగా సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలే పార్టీకి బలమని నమ్మే లోకేష్ పై కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి, కాణిపాక వినాయకుడు, శ్రీకాళహస్తి ముక్కంటి, శిరిడి సాయినాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ఇతర అధికారులు స్థానిక టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి పట్టణ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలన

- సామాన్యుడిలా కార్యకర్త బైక్‌పై ఎమ్మెల్యే పట్టణ పర్యటన.
- నా ప్రోటోకాల్ ముఖ్యం కాదు.. ప్రజల పనులే ముఖ్యం..! అంటున్న ఎమ్మెల్యే నాని



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

చంద్రగిరి పట్టణ రూపురేఖలను మార్చే విధంగా సాగుతున్న పలు అభివృద్ధి పనులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆయన పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యమైన అభివృద్ధి పనుల సమీక్షలో భాగంగా నిర్మాణంలో ఉన్న నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని సందర్శించి, పనుల నాణ్యతను పరిశీలించారు. ఎక్కడా రాజీ పడకుండా, అత్యాధునిక వసతులతో భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కైలాస దామంలో ఇప్పటికే పూర్తయిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆయన తనిఖీ చేశారు. అలాగే, దాతల సహకారంతో సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నూతన పరిపాలన భవన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు పలు సూచనలు చేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. స్ట్రీట్ ఫుడ్ జంక్షన్ నూరు జంక్షన్ పట్టణ ప్రజలకు వినోదాన్ని, రుచికరమైన ఆహారాన్ని అందించే లక్ష్యంతో నూరు జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న 'స్ట్రీట్ ఫుడ్ జోన్' స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేయవలసిన లైటింగ్, పార్కింగ్ మరియు ఇతర కనీస సౌకర్యాల గురించి అధికారులతో చర్చించారు. అభివృద్ధి పనుల విషయంలో జాప్యం వహించకూడదు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రోటోకాల్ పక్కన పెట్టి, ఆడంబరాలకు పోకుండా ఒక కార్యకర్త ద్విచక్ర వాహనంపై కూర్చుని చంద్రగిరి పట్టణ వీధుల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తూ, ప్రజలతో మమేకమవుతూ ఆయన ముందుకు సాగడం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు
- హాజరైన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి
- తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి





ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

తిరుపతిలోని తెదేపా పార్లమెంట్ కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి,తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, నారా లోకేశ్ యువతకు స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ ప్రజలకు దగ్గరైన తీరును నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్థానిక నాయకులతో కలిసి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం నాయకుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెదేపా నాయకులకు కేక్, స్వీట్లు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో తిరుపతి పార్లమెంట్ తెదేపా పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, నగరి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరిలో సీఎం సభ సభాస్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవి నాయుడు, గాలి పాండురంగయ్య,బాలాజి నాయుడు,సుమన్ నాయుడు ,మణికంఠ, గిరిబాబు, సంఘునాధం,ప్రవీణ్,బాబు,రమేష్,కుమార్ రెడ్డి,అప్పయ్య,పరందామయ్య తదితరులు పాల్గొన్నారు

## టీటీడీకి రూ.2.50 కోట్ల విరాళం





ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

హైదరాబాద్ కు చెందిన పి.ఎల్.రాజు కన్స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం టీటీడీలోని వివిధ ట్రస్టులకు రూ.2.50 కోట్లు విరాళంగా అందించింది. ఇందులో శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.75 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.75 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీవేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధి రాజ గోపాల రాజు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

# ఎస్ సి, ఎస్ టి సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ నిర్వహణ

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్
- పిజిఆర్ఎస్ కు సంబంధించిన సేవలను మరింత భాధ్యతతో సమర్థవంతంగా అందించాలి
- ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకొని పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన లా అండ్ ఆర్డర్ పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎస్పీ సుబ్బారాయుడు



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కార దిశగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని, వారి సమస్యలను ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకొని పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఎస్సి, ఎస్టీ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ సుబ్బారాయుడు, తుడా వైస్ చైర్మన్ మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య, సాయిబాబా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డిఓ లు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడంతో పాటు నేడు ఎస్సి, ఎస్టి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా అందిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం చాలా మంది ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసుకోవడం జరిగిందని, వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను సాధారణ పి జి ఆర్ ఎస్ వినతులలా భావించకుండా ప్రత్యేకంగా వేరుచేసి అధికారులు మరింత శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. అలా చేయడం ద్వారా వారి సమస్యలు పునరావతం కాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 500కు పైగా దరఖాస్తులు అందాయని, వీటిలో భూమి సంబంధిత సమస్యలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు, తదితర అంశాల పై ఎక్కువ శాతం అర్జీలు అందాయని తెలిపారు. ఈ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో భూ వివాదాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తే ఇతర సమస్యలు కూడా స్వయంగా తగ్గుతాయని తెలిపారు. ఎక్కడా సమన్వయ లోపం లేకుండా ప్రతి అంశాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అర్జీలను పరిష్కరించడంలో మన జిల్లా ముందంజలో ఉండేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. రాబోయే గణతంత్ర దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సమీకస్తూ విధులు కేటాయించిన సంబంధిత శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు. స్టేజ్ డెకొరేషన్, స్టాల్స్ ఏర్పాటు, శకటాలు ఏర్పాటు, బందోబస్తు, పారిశుద్ధ్యం, తదితర విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లా అధికారులందరూ గణతంత్ర దినోత్సవం వేడుకలకు ఉ.9.00 గం. ల కల్లా తప్పక హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి లకు సంబంధించి లా అండ్ ఆర్డర్, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ శాఖకు అందిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా నారా లోకేష్ బాబు

ప్రజభూమి ప్రతినిధి - కోట



రాష్ట్ర భవిష్యత్తుకు నారా లోకేష్ బాబు ఆశాజ్యోతి అని కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రం కోటలోని బాల సదనంలో కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పలగాటి. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దాతృత్వంతో పిల్లలకు దుప్పట్లు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి నాయకుల కార్యకర్తల బాల సదనం విద్యార్థినుల సమక్షంలో నారా లోకేష్ బాబు పేరుతో తయారు చేయబడిన భారీ కేక్ ను కట్ చేసి యువనేత పుట్టిన రోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు తూపిలి రాధాక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ..2015లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేష్ బాబు రాష్ట్రంలోని బలహీన వర్గాల నివాసిత ప్రాంతాల్లో 22వేల కిలో మీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి అవార్డు సాధించారని 3 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పించారని ఇపుడు 2024 లో మంగళగిరి నియోజకవర్గం నుండి దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ఐటీ మరియు విద్యా శాఖ మంత్రిగా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల సాధనకు కృషి చేస్తూ విద్యార్థులకు చిన్న వయస్సు నుండి విలువలు పాటించేలా చేయడానికి చాగంటి కోటేశ్వరరావు సహకారంతో కృషి చేస్తూ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యా సామగ్రి పౌష్టికాహారం అందించేలా చేస్తూ పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. మాజీ కోట మండల పరిషత్ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..నారా చంద్రబాబు నాయుడుకి తండ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ బాబు యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు పెట్టుబడుల సాధనకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. విదేశీ స్వదేశీయుల ద్వారా పెట్టుబడులను ఆహ్వానిస్తూ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి పూర్తి సహకారం అందిస్తూ ఇప్పటికే ప్రముఖ కంపెనీల వారికి పరిశ్రమల స్థాపనకు ఒప్పించారన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమల స్థాపనకు ఎవరూ ముందుకు రాకపోగా భయ భ్రాంతులకు గురయ్యే వారని నారా లోకేష్ బాబు అందుకు భిన్నమైన విధానంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని ఆదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవియ్యత్తులో ముఖ్యమంత్రి బాధ్యతలు కూడా చేపట్టగలిగేలా భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. కోట మండల పార్టీ ఉపాధ్యక్షుడు మద్రి.అనీల్ మాట్లాడుతూ..మన ప్రియతమ శాసనసభ్యుల వారి సూచనతో జరుగుతున్న నారా లోకేష్ బాబు పెట్టిన రోజు వేడుకలలో పెద్ద స్థాయిలో నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయడం సంతోషదాయకమన్నారు. యువగలం పాదయాత్రతో నారా లోకేష్ బాబు రాష్ట్ర యువతలో భరోసా కలిగించారని మంత్రి పదవి చేపట్టాక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు యవతకు ఐటీ తదితర ఉద్యోగాల సాధనకు కృషి చేస్తున్నారన్నారు. కోట రెండవ యంపీటీసీ షేక్ మొబీన్ బాషా మాట్లాడుతూ..రాష్ట్ర యువతకు, విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థినులకు దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషదాయకమనీ అందుకు సహకరించిన నల్లపరెడ్డి వినోద్ రెడ్డికి కృతజ్ఞతలని కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాదర్తి.కోటేశ్వర రెడ్డి, వాకా.విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు మహిళా నాయకురాలు గండవరం.సుష్మా రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తీగల.సురేష్ బాబు, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు మద్రి పోలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు క్రిష్ణపట్నం చంద్రశేఖర్, మద్రి.అనీల్, కోట మండల పార్టీ సీనియర్ నాయకులు అన్నం.రఘురామ్ రెడ్డి, తన్నమాల. కోటారెడ్డి కేతంరెడ్డి. మహేష్ రెడ్డి, కోట సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ, ఉప సర్పంచ్ గాది.విజయ భాస్కర్, శిరిడీ సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షుడు అల్లం.రమణయ్య, మాజీ యంపీటీసీ సభ్యుడు బోదనపు.బాల సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ లు మూర్తి.ఆనంద క్రిష్ణ, బొర్రా పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు...

# భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి లోకేష్ బాబు-మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు

## -ఓజిలిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి :-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా లోకేష్ బాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఓజిలి మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఓజిలిలో అత్యంత వైభవంగా జరిగాయి. టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ బాబును యువ కెరటంగా అభివర్ణించారు. భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి లోకేష్ బాబు అని ఆయన జోస్యం చెప్పారు. నారా లోకేష్ బాబు తనదైన ముద్రతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి, తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని ఆయన కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ బాబు సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని, ఎండనక, వాననక వేల కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు లోకేష్ ఒక ఆశాకిరణమని, ఐటీ రంగంలో పెట్టుబడులు తీసుకురావడంలో మరియు ఉపాధి కల్పనలో ఆయనకు ఉన్న పట్టు రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలోనూ లోకేష్ బాబు చూపిస్తున్న ధైర్యం అభినందనీయమన్నారు. దేశంలోనే తొలిసారిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్‌దేనని కొనియాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు పాడి వెంకటసుబ్బయ్య, డాక్టర్ దారా అంకయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, సుబ్రహ్మణ్యం రాజు, ఖలీల్, అమరేంద్ర, వెంకటేశ్వర్లు, మస్తాన్ రెడ్డి, సుబ్బారావు, మల్లి మోహన్, రఫీ, అల్లాభక్షు, కమలాకర్, కురుగొండ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.బి

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో గ్రామీణ జానపద కళాకారులకు అనుమతివ్వండి

## - ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా పేరు పొందినటువంటి శ్రీకాళహస్తిలో ఫిబ్రవరి మాసంలో జరిగేటటు వంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో గ్రామీణ జానపద కళాకారుల కు దేవుని సన్నిధిలో ప్రదర్శన చేయడానికి అనుమతి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి, ఆలయ బోర్డు సభ్యులు గోపి లకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జనమాల గురవయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న దేవాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ బోర్డు అన్ని ఏర్పాట్లను చేస్తుండడం అభినందనీయం ఇలాంటి భక్తి పారవశ్యం తో కూడినటువంటి బ్రహ్మోత్సవాలలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలు అత్యంత ఆధ్యాత్మికతతో కూడినటువంటి చెక్కభజన కులుకు భజన బృందావన భజన మహిళా కోలాట దళాలు డప్పుల దళాలు ఎంతో నైపుణ్యం కలిగినటువంటి వారు ఉన్నారు వీరందరూ కూడా బ్రహ్మోత్సవాలను వీక్షించేటటు వంటి భక్తులకు ఆనందాన్ని కలగ జేయడానికి వారి ఆటపాటలతో అలరించడానికి ప్రజా చైతన్య గ్రామీణ జానపద ఆధ్యాత్మిక కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం లో సుమారు 200కు పైగా భజన బృందాలు ఉన్నాయని వీరందరికీ వారం రోజులు పాటు జరిగే బ్రహ్మోత్సవాలలో అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఆలయ బోర్డు చైర్మన్ కొట్టే సాయి స్పందిస్తూ ఆధ్యాత్మికత భక్తి పారవశ్యం తో కూడినటువంటి భజన బృందాలు అన్నిటికీ తప్పకుండా అవకాశం కల్పిస్తూ వారందరికీ ఆలయ బోర్డు కమిటీ ద్వారా కళాకారులందరికి తగిన ప్రాధాన్యతతో కూడిన గుర్తింపుని ఇస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కత్తి రవి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి చారులత జె నాగరాజు పి గురవయ్య ప్రజా చైతన్య గ్రామీణ జానపద ఆధ్యాత్మిక కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు సి నారాయణదాసు జిల్లా సహాయ కార్యదర్శి ముని రాజా తదితరులు పాల్గొన్నారు .

# కేవీబీపురం లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

సత్యవేడు నియోజకవర్గం, కెవిబి పురం మండలం లో ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మొదట ర్యాలీగా వెళ్లిసాయిబాబా గుడిలో పూజలు చేసి తర్వాత కేక్ కట్ చేసి 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు బి రామాంజుల నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ టి ఎన్ టి యు సి అధ్యక్షులు తెరణి జయరాం రెడ్డి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో జనసేన మండల అధ్యక్షులు థామస్ బిజెపి మండల అధ్యక్షులు బాబు యాదవ్ బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్ చెంగా రెడ్డి శివ రావు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వందలాదిగా పాల్గొని నారా లోకేష్ బాబు కి శుభాకాంక్షలు తెలియ చేస్తూ వారు చేస్తున్న అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సంతోషంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వార్షిక విశేషపూజ



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

వసంత పంచమి పర్వదినం సందర్భంగా శ్రీవారి ఆలయంలో శుక్రవారం వార్షిక విశేష పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారి ఆలయంలోని కళ్యాణ మండపంలో అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని వేంచేపు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చతుర్దశ కలశావాహనం గావించి పుణ్యాహవ చనం, వివిధ క్రతువులను నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగిసింది. గతంలో శ్రీవారి ఆలయంలో ప్రతి సోమవారం వారపు సేవగా విశేషపూజను నిర్వహించేవారు. శ్రీవారి ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలనే జీయంగార్లు, అర్చకులు, ఆగమ పండితుల సూచన మేరకు వసంతోత్సవం, సహస్ర కలశాభిశేకం, విషేశపూజను ఏడాదికోసారి నిర్వహించాలని టీటీడీ బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గత ఏడాది నుండి వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో వార్షిక విశేషపూజను సర్కార్ (ఏకాంతం)గా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోటిడిపి నాయకులచే నారా లోకేష్ 43 వ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరిలోని ప్రభుత్వ హాస్పిటల్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే పులివర్తి నాని ఘనంగా నిర్వహించారు. ముందుగా హాస్పిటల్ వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి కూటమిప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ లను ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగాపంపిణీచేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు రమేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఏవి రమణమూర్తి, సురేష్ రెడ్డి,గౌస్ బాషా,కొండూరు ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనంజయ రెడ్డి,రాజులు వినోద్ కుమార్ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఉగ్రాణం గురునాథం రెడ్డి,డిష్ గోపి,కే.శంకర్,కే.కారుణ్యమూర్తి, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట ముని,సునీల్,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ,తోపాటు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

మున్సిపాలిటీ పరిధిలో బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు కు ముఖ్యఅతిథిగా నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఎసంఈ డైరెక్టర్ చిన్న బాబు.పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ. రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ.రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీరా. నగరి టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్. కార్యదర్శి శ్రీనివాసన్.సీనియర్ నాయకులు సురేష్ నాయుడు. నారాయణస్వామి నాయుడు. రూరల్ పార్టీ అధ్యక్షులు జవహర్ రెడ్డి. కృష్ణారెడ్డి. గోపీనాథ్. శ్రీధర్. సలీం.ఆకుల అశోక్. సుశీల్. నూరిల్లా.వేణు.రజిని.సీన్ రాజ్. సుజాత.నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు దేశ భక్తి అలవరుచుకోవాలి



ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు

మండలం లో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జైహింద్, ఢిల్లీ చలో,మీరు రక్తాన్ని ఇవ్వండి నేను స్వతంత్రాన్ని ఇస్తాను అంటూ బ్రిటిష్ ప్రభుత్వం పై ఆజాద్ హింద్ ఫౌజ్ దళాన్ని ఏర్పరచి వీరోచితంగా పోరాడిన దేశ భక్తుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయనను స్మరిస్తూ బాల్య దశ నుండే ప్రతి ఒక్కరు దేశ భక్తి ని అలవరు చుకోవాలని అన్నాడు. అనంతరం నేతాజీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 24 జనవరి 2025

## ది స్కూల్ ఆధ్వర్యంలో రహదారి భద్రత మహోత్సవాల

- విద్యార్థులకు అవగాహన సదస్సు
- మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదరం నాయుడు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తి నందు గల ది స్కూల్ నందు విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రత పై అలాగే రహదారి నియమ నిబంధనలపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరమని తెలిపారు. రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మీరు మీ తల్లిదండ్రులతోపాటు వాహనాలలో ప్రయాణించేటప్పుడు మోటార్ సైకిల్ పై ప్రయాణించినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారులో వెళుతున్నప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. విద్యార్థులు రహదారి పై వెళ్తున్నప్పుడు ఎడమవైపున వెళ్లాలని అలాగే రహదారిపై ఎలాంటి ఆటలు ఆడరాదని అలా ఆడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండకుండా ఎవరు వాహనాలు నడప రాదని అలా నడిపినచో చట్ట ప్రకారం నడిపిన వారు అలాగే వాహన యజమాని బాధ్యులవుతారని తెలిపారు. పాఠశాలకు వచ్చినప్పుడు ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఆటోలో ప్రయాణించడం ప్రమాదకరమని అలా ఉన్నప్పుడు మీ తల్లిదండ్రులతో మాట్లాడి వేరే ఆటో ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రహదారి భద్రతపై నిన్న జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, రవి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రాకకు సర్వం సిద్ధం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం నగరికి వస్తున్న చంద్రబాబు నాయుడు పర్యటనకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. శుక్రవారం హెలీపాడ్, బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే భాను స్వయంగా పర్యవేక్షించారు. సభా ప్రాంగణం, ప్రవేశ మార్గాలు, వీఐపీ ఏర్పాట్లు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

## నింద్ర మండలంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నింద్ర :యువ నాయకుడు రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు నింద్ర మండలం ఊరురు పేటలో గంధమనేని రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు ఆయన నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి. నగరి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు. నగరి ఏఎంసి డైరెక్టర్లు నాగభూషణం రాజు. జగన్. రవిరాజు .నాయకులు బాబు యాదవ్. గంగాధర నాయుడు. మురళి నాయుడు. తోజెస్ .ఓం ప్రకాష్ .గాలి రమేష్ నాయుడు. గురు ప్రసాద్ .గిరి. విజయ్ కుమార్. ప్రకాష్. రమేష్. గజేంద్రనాయుడు . మనోజ్ యాదవ్. ఢిల్లీ నాయుడు .తదితరులు పాల్గొన్నారు

## రైతు సంఘాల అభివృద్ధికి ఎఫ్ పిఓల సహకారం

### - ఏపిఎం టి.ధనంజయ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

చిన్న, సన్నకారు పేద రైతు సంఘాల అభివృద్ధి కి రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్ పిఓ) సహకారం ఆవశ్యమని టి.ధనంజయ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ వనంనందు ఎఫ్ పిఓ అధ్యక్షులు ఎన్.సిందూరి అధ్యక్షతన ఎఫ్ పిఓ కార్యాలయమం కాన్ఫరెన్స్ హాల్‌లో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్ పిఓ) లీడర్ల సమావేశశీ నిర్వహించడ మైనది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు ఉపయోగించు కొని మెరుగైన, నాణ్యమైన ఉత్పత్తులు సాధించేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతులు అవసరమన్నారు. అందుకు చిన్న, సన్నకారు రైతులు ఎఫ్‌పీఓలలో భాగస్వాములు కావడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.అందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘాల(ఎఫ్ పిజి)ద్వారా రైతులకు విస్తృత అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఎఫ్ పిఓ సీడ్స్, పర్టిలైజర్స్ లైసెన్స్ పొంది వ్యాపారం చేసేందుకు మండల వ్యవసాయ అధికారి సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ రాయితి ద్వారా సరఫరా చేసే ఎరువులు, విత్తనాలు ఎఫ్‌పీఓలోని చిన్న, సన్నకారు రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంటల గిట్టుబాటు ధరల కోసం ఎఫ్‌పీఓ డిజిటల్ మార్కెటింగ్‌తో పాటు స్థానిక మార్కెటింగ్?పై అవగాహణ పెంపొందించుకునేలా మార్కెటింగ్ నిపుణుల ద్వారా శిక్షణ పొందాలని చెప్పారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ సహాయంతో పాటు స్వంత ఆర్థిక వనరులతో కూడా అభివృద్ధి సాధించే దిశగా బ్యాంకులు రుణాలు విరివిగా అందించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి రైతుల ఆదాయం పెంచాలని సూచించారు.అందరు రైతుల ఉత్పత్తులు పెంచు కోనేందుకు వారికి కావలసిన యంత్రపరికరాలు, వల్లభ ఫీడ్, సీడ్స్, వ్యవసాయ పనిముట్లు,స్ప్రేయర్స్, టార్పాలిన్స్,కల్లుడి వారి సహకారంతో పొందవచ్చు నని తెలిపారు. కస్టమర్ హైరింగ్ సెంటర్ నిర్వహణకు ట్రాక్టర్, కేజీ వీల్స్, సీడ్ డ్రిల్లర్, ఫ్లవిశీగ్ మడకలు ఇండెంట్ ఇచ్చి ప్రభుత్వం ద్వార పొందినచో నాణ్యమైన సేవలు రైతులు పొందవచన్నారు.ఈ దిశగా ఎఫ్ పిఓ అభివృద్ధి కి సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, జండర్ ప్రతిజ్ఞ చేసి అవగాహణ కల్పించారు.

**జి ఎన్ కండ్రిగ బిఎంసియు అభివృద్ధికి సహకరించండి**

డైరీ ఏపిఎం ఎం సుదర్శన్ రాజు మాట్లాడుతూ పాడి పరిశ్రమ రుణాలు పొందిన రైతులు పశువులు కొనుగోలు చేసి పాలును బిఎంసియు కి పోసి దాని అభివృద్ధి కి సహకరించమని కోరారు.ఇంకా పాలు సేకరణ కేంద్రాలు కావలసిన వారు గ్రామ సంఘం తీర్మానముతో ఎంఎస్ కు పంపాలన్నారు. పశుసంవర్తక శాఖ అందించే సేవలు,ఉచిత టీకాలు, పశు బీమా రాయితి సద్వినియోగం చేసువాలని సూచించారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులు టి. సుధా,ఏపి ఎం డైరీ ఎం సుదర్శన్ రాజు సిసి లు రాజేశ్వరి, నాగేంద్ర రావు, నిమ్మి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక, ఐఎఫ్ సి సిఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల అభివృద్ధి సాధకుడు లోకేష్ - మిన్నల్ రవి డా.యం.ఉమేష్ రావు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

విద్య ద్వారానే సమాజంలో అర్థవంతమైన మార్పు సాధించగలమని, అందుకు చదువును ఒక ఉపయోగకరమైన ఆయుధంగా ప్రయోగించి సమాజంలోని రుగ్మతలను తరిమి కొట్టడానికి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ప్రగతిశీల అభివృద్ధి సాధకుడు మన నారా లోకేష్ బాబు అని వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధి వీధిలో రోడ్డుపై ఉంటూ, భక్తులు వేసే బిక్షతో పొట్టనింపుకునే మతిస్థిమితం లేనివారికి మరియు కొందరు నిరాశ్రయులకు చలికాలంలో ఉపయోగపడే విధంగా కొన్ని నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఐదు కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచి తన యువగళం పాదయాత్రతో జగన్మోహన్ రెడ్డి చీకటి పాలనను కూకటి వేళ్లతో పెకలించి, పాదయాత్ర మొదలు పెట్టిన దగ్గర నుండి అడుగడుగునా ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ అధిగమించి యువగళం పాదయాత్రని జన చైతన్య యాత్రను చేసిన నవ యువనేత నారా లోకేశ్ నాయకత్వం మనందరికీ నిత్యం స్ఫూర్తిని అందిస్తోందని కొనియాడారు. కార్యకర్తల కోసం పార్టీ పార్టీ కోసం కార్యకర్తలు నిలబడేలా చేసిన నారా లోకేష్ అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడాన్ని ఒక యజ్ఞంలా భావిస్తూ, ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. స్టార్టప్ కల్చర్?ను రాష్ట్రంలో ప్రోత్సహిస్తూ యువ పారిశ్రామికవేత్తలను తయారు చేస్తున్న లోకేష్ పాలనా సామర్థ్యానికి సంబంధించి పారిశ్రామికవేత్తల నుంచి వస్తున్న ప్రశంసలే ఆయన సమర్థతకు నిదర్శనంగా నిలుస్తోందని కొనియాడారు.దార్శనికత, సంస్కరణలు మరియు ఫలితాల ఆధారిత పాలనతో ఆంధ్రప్రదేశ్?ను రూపొందిస్తున్న చైతన్యవంతమైన నవయుగ నాయకుడిగా, గూగుల్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజాలను ఏపీకి రప్పించిన 'పెట్టుబడుల వేటగాడిగా' నారా లోకేష్ ప్రజల చేత కీర్తింపబడుతున్నారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలల రూపురేఖలు మార్చేసి, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచించడమే కాకుండా, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం ద్వారా వేలాది మంది నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపి, తద్వారా విద్యారంగంలో పలు సంస్కరణలు తీసుకొచ్చి భావి తరాలకు బంగారు బాటలు వేస్తున్న నారా లోకేశ్ విద్యా శాఖా మంత్రిగా తన విధులను పరిపూర్ణంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం(మణి)సీనియర్ నాయకులు సుధాకర్, కృష్ణమూర్తి,భాస్కర్,కృష్ణయ్య,ప్రభాకర్, రమేష్,నాగరాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి కాదు కార్పొరేట్ భక్తి

- బీజేపీ విధానాలపై సిపిఎం మండిపాటు
- నేతాజీ పోరాట బాటలో ప్రజలు సంఘటితమవ్వాలి



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నేతాజీ చిత్రపటానికి సిపిఎం నేత కందారపు మురళి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని నడిపిన విప్లవ యోధుడని, అధికారంతో, సౌకర్యవాదంతో ఎప్పుడూ రాజీ పడని నాయకుడని అన్నారు. దేశ విముక్తి కోసం సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొని అజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసిన నేతాజీ జీవితం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేతాజీ కలలుగన్న స్వాతంత్ర్యం కేవలం రాజకీయ అధికార మార్పు కాదని, ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం లభించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని ఆయన విశ్వసించారని తెలిపారు. శ్రమజీవులు, రైతులు, యువత ఐక్యంగా సంఘటితమై దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాలని నేతాజీ ఇచ్చిన పిలుపు నేటి భారత పరిస్థితుల్లో మరింత ప్రాసంగికమని అన్నారు. నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల నిర్వీర్యత, రైతు వ్యతిరేక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచే ఆర్థిక నిర్ణయాలు బీజేపీ ప్రభుత్వ నిజమైన ముఖాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసే ఫాసిస్టు ధోరణులతో ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బీజేపీ విధానాలకు లోబడి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు, కార్మికుల హక్కుల కాలరాయడం, ప్రజా సేవల ప్రైవేటీకరణ ద్వారా సామాన్య ప్రజల జీవితాలపై దాడి జరుగుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట వారసత్వాన్ని కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, బీజేపీ కార్పొరేట్––సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం, నాయకులు జీ. బాలసుబ్రమణ్యం బుజ్జి, ఎన్‌డీ. శ్రీనివాసులు, మునిరాజ, సుజాతమ్మ, శ్రీనివాసులు, వీఎస్. మన్యం, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగుంట లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### - మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకలు చిట్టమూరు మండలం కొత్తగుంట సర్కిల్ లో అత్యంత వైభవంగా జరిగాయి. టీడీపీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో 42 కేజీ ల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా మండలం లో పేదవాళ్లకు 100 చీరలు, 100 దుప్పట్లు పంపిణి చేసారు. 100 మందికి పైగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం ఇవ్వడం జరిగిందని తెలియజేపారు. అంతేకాకుండా రక్తం ఇచ్చిన వాళ్లకు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరిగిందని.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు తనదైన ముద్రతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి, తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని ఆయన కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ బాబు సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని, ఎండనక, వాననక వేల కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు లోకేష్ ఒక ఆశాకిరణమని, ఐటీ రంగంలో పెట్టుబడులు తీసుకురావడంలో మరియు ఉపాధి కల్పనలో ఆయనకు ఉన్న పట్టు రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలోనూ లోకేష్ బాబు చూపిస్తున్న ధైర్యం అభినందనీయమన్నారు. దేశంలోనే తొలిసారిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్‌దేనని కొనియాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ కోటిరెడ్డి,మస్తాన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిన్నరావు, కృష్ణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, ముత్తురాజా, గిరి నాయుడు, దేవుడు, సునీల్ రెడ్డి, చెంచురామయ్య,మునిశేఖర్ రెడ్డి, రషీద్ భాయ్, వెంకటరమణయ్య, ఉదయ్, కల్లూరు మని, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

- సత్యవేడు నియోజకవర్గ టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు



ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:

మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని సత్యవేడు పట్టణంలోని వీకేఎన్ కళ్యాణమండపంలో మెడి పల్స్ బ్లడ్ సెంటర్ నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని సత్యవేడు నియోజకవర్గ టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్దినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ప్రారంభించి దాతలకు ఫలహారాలను అందించారు.శుక్రవారం సత్యవేడులో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా కూరపాటి శంకర్ రెడ్డి పాల్గొని గోడ గడియారం కూడలి వద్ద కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 22 మంది టిడిపి కార్యకర్తలు రక్తదానం చేసి నారా లోకేష్ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇదే క్రమంలో శంకర్ రెడ్డి సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు పండ్లు బ్రెడ్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని వసతులపై ఆరా తీసి మెరుగైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యం కమిటీకి, డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమ లత, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వికేఎన్ పరమశివం, సింగల్ విండో చైర్మన్ మోహన్, టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం, సీనియర్ నాయకులు బ్యూటీ చంద్రయ్య, ఎంఎం రవి, జక్కల శివానందం, హాస్పిటల్ కమిటీ మెంబర్స్ హేమ భూషణ్ రెడ్డి, ధన, చంద్రశేఖర్ రెడ్డి, శశి కుమార్ నాయుడు, కిష్టయ్య యాదవ్, శివ కుమార్ నాయుడు, సునీల్ ,చికెన్ చిన్న, గణేష్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు రూ.3,14,52000 రుణాలు మంజూరు




ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురంలోని టిఆరర్ కళ్యాణ మండపంలో శుక్రవారం మెగా స్వయం సహాయక సంఘాల క్యాంపును నిర్వహించారు. యూకో బ్యాంక్ రీజినల్ జోనల్ మేనేజర్ శరవణ మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా స్వయం సహాయ సంఘాలకు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా యూకో బ్యాంకు తరపున 17 స్వయం సహాయక సంఘాలలోని 170 మందికి రూ.3,14,52,000లు రుణాలు మంజూరు చేసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సంఘాలలోని మహిళలు పొదుపుతో పాటు బ్యాంకుల్లో రుణం పొందడం, తిరిగి చెల్లించడం సక్రమంగా జరుగుతోందన్నారు. వెలుగు సంఘాలు సభ్యులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో బ్యాంకులు భారీగా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయన్నారు. సంఘాలలోని సభ్యులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెలుగు ఏపీఎం మమత, యూకో బ్యాంక్ ఛీఫ్ మేనేజర్ జగదీష్, బ్రాంచ్ మేనేజర్ విష్ణు వర్ధన్, అసిస్టెంట్ మేనేజర్ పృధ్వి, సీసీ గోపీ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య 43 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు యం.సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యం.సుధాకర్ నాయుడు మాట్లాడుతూ..లోకేష్ బాబు ఇప్పటి వరకు చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్న తీరును ప్రశంసించారు. పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా లోకేష్ బాబు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పార్టీ శ్రేయస్సు మరియు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న లోకేష్ బాబుకి కార్యకర్తలు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో ఆయన జీవితం సుఖసంతోషాలతో విజయవంతంగా సాగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# హైస్కూల్ విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ - టిడిపి నాయకులు ఈశ్వరయ్య, గజేంద్ర

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:



తిరుపతి జిల్లా సత్యవేదు మండలంలోని పలు హైస్కూల్లో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు టిడిపి నాయకులు ఫ్యాడ్లు పంపిణీ చేశారు. శుక్రవారం వసంత శ్రీపంచమిని పురస్కరించుకొని సత్యవేదు మండలం పాలగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు ఈశ్వరయ్య, గజేంద్ర ఫ్యాడ్లను వితరణ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎం పాండురంగయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాత ఈశ్వరయ్య,గజేంద్ర విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాండు రంగయ్య మాట్లాడుతూ వసంత శ్రీపంచమి రోజున పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా శ్రీపంచమి రోజు సరస్వతి దేవిని పూజించినట్లయితే అపారమైన జ్ఞానం వస్తుందన్నారు. ఈ క్రమంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఫ్యాడ్ ఇవ్వడం రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. దాత ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలన్నారు. కూలి పనులకు వెళ్లి కొందరు పిల్లలను వారి తల్లిదండ్రులు చదివిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ కూడా ప్రకటించడంతో ఇప్పటినుంచి విద్యార్థులు పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టి చదవడం వల్ల పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకు ఆస్కారం ఉందన్నారు. తద్వారా పిల్లలు చదువుకున్న పాఠశాలకు కూడా గుర్తింపు వస్తుందన్నారు. తదనంతరం పాఠశాల హెచ్ఎం పాండురంగయ్యతో కలిసి టిడిపి నాయకులు విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేశారు. మండలంలో వివిధ హైస్కూల్లో చదువుతున్న 600 మంది విద్యార్థులకు ఫ్యాడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు కృష్ణయ్య యాదవ్, టిడిపి నాయకులు లోకయ్య రెడ్డి, మురళి( చికెన్ చిన్న), సునీల్ జైన్, ధనశేఖర్, డేవిడ్, కృష్ణ చైతన్య పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – కోట




ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలగాతి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నెల్లూరు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట పట్టణంలోని శాదిమంజిల్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రక్తదానాన్ని చేసి లోకేష్ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్, మాట్లాడుతూ.. 2023 జనవరిలో యువనేత లోకే కుప్పం నుంచి విశాఖపట్నం దాదాపు 3000 కిలోమీటర్లు యువగలం పాదయాత్ర నిర్వహించి టిడిపిని పునరుత్తేజం చేశారన్నారు. యువగలం పాదయాత్ర దేశంలోనే ఒక సంచలనం అన్నారు. ఇవ్వగలం పాదయాత్రలోకేష్ ఇచ్చిన హామీలన్నీ నేడు ప్రభుత్వం వచ్చాక నెరవేరుస్తున్నారు. రాష్ట్రంలోని యువతీ యువకులకు, టిడిపి కార్యకర్తలకు భరోసా ఇస్తున్నారు. నేడు దావోస్ లో రాష్ట్ర అభివృద్ధి కొరకు లక్షల కోట్ల ఎంఓఏలు కుదురుస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తలను కలిసి ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహిస్తున్నారన్నారు. నారా లోకేష్ కృషి సంకల్పంతో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్లో ఎక్కువ శాతం పెట్టుబడులు పెడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ కు కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నెల్లూరు.మోహన్ రెడ్డి, ఎంపీటీసీ దారా.సురేష్, చాపల.శ్రీనివాసులు, మీజురు మల్లి, కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీ షేక్ సంసుద్దీన్, ఎస్సి సెల్ నాయకులు మురళి, టిడిపి జిల్లా కార్యదర్శి సిద్దపరెడ్డి.పోలమ్మ, షేక్.నాయబ్ రసూల్, కొత్తపాలెం ఎంపీటీసీ యానాటి.నారాయణ, మర్రి పోలయ్య, వార్డ్ మెంబర్ సుహాసిని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# గ్రీన్ ప్యానెల్ ఇండస్ట్రీస్ సహకారంతో మెడికల్ క్యాంపు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



జిల్లాలోని 3 మండలాల్లో 5,000 మందికి పైగా లబ్ధిదారులకు వైద్య సేవలు అందించామని సంస్థ గర్వంగా ప్రకటించింది. గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరత, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం, ఆరోగ్యం పై అవగాహన లోపం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించిన మొబైల్ మెడికల్ యూనిట్ సేవలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి. 2025 సెప్టెంబర్లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు తోటంబేడు, పెళ్లకూరు, బి.ఎన్. కండ్రిగ మండలాల్లో మొత్తం 112 మొబైల్ మెడికల్ శిబిరాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు అవసరమైన మందుల పంపిణీ ఆరోగ్యం మరియు పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు వైద్య సలహాలు, కౌన్సెలింగ్ సేవలునిఅందించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 2026 జనవరి 23 శుక్రవారం పెళ్లకూరు మండలం, పునబాక్ ప్రాంతంలోని పునబాక్ హరిజనవాడలో నిర్వహించిన మొబైల్ మెడికల్ క్యాంప్ ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు సహకరించిన జిల్లా, మండల స్థాయి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులకు, వైద్య బృందానికి, ఫీల్డ్ సిబ్బందికి, స్థానిక గ్రామ పంచాయతీలకు, ఆరోగ్య శాఖ సిబ్బందికి మరియు ప్రజలకు గ్రీన్‌ప్యానెల్ ఫౌండేషన్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు తమ కృషిని కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల పిల్లలకు ప్రతిరోజూ ఉచితంగా తాజా పండ్ల పంపిణీ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఓ తాగునీటి ప్లాంట్ల ఏర్పాటునిపాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి రైతులకు శిక్షణ కార్యక్రమాలు వంటి అనేక కీలక కార్యక్రమాలను కూడా గ్రీన్‌ప్యానెల్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ప్యానెల్ సిబ్బంది డాక్టర్స్ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ శక్తి పీఠంలో విశిష్టంగా శ్రీ విద్యాకామేష్టి యాగము

**శ్రీ సరస్వతి శ్యామలాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ శ్యామలాదేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుచున్నాయి. ఐదవ రోజుశ్రీ శక్తి పీఠంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం ఉచిత శ్రీ విద్యాకామేష్ఠి యాగము. శ్రీ శ్యామలాదేవి నవరాత్రులలో, శ్రీ పంచమి సందర్భముగా విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలలో విజయం సాధించడానికి, సకల విద్యలలో ప్రావీణ్యత పొందడం కోసం మంత్ర మహేశ్వరి , శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ మహాస్వామిని వారు శ్రీ శక్తిపీఠం నందు విద్యాకామేష్ఠి యాగం నిర్వహింపచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఉచితంగా హోమం చేసి, హోమాగ్నిలో తయారుచేసిన సరస్వతీ లేహ్యాన్ని, శ్రీ శ్యామలా దేవి వద్ద ప్రత్యేకంగా పూజ చేసిన పెన్నులను ప్రసాదముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణముయు మరియు రాయలచెరువు చుట్టుప్రక్కల పాఠశాలల నుండి 750 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గాదంకి టోల్ ప్లాజా వద్ద ఉచిత వైద్య శిబిరం..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



గాదంకి టోల్ ప్లాజా వద్దశుక్రవారం నిర్వహించినఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 37వజాతీయ రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు-మల్లవరం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలోబెంగళూరుకు చెందిన వైదేహిహాస్పిటల్ వారి సహకారంతోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికిప్రయాణికులతో పాటుటోల్ ప్లాజా సిబ్బంది,పరిసర గ్రామస్తులు 120మంది హాజరైఉచితముగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో ఈసీజీ, 2డి ఎకో,ఈఎన్ టి,కంటి పరీక్షలు,సాధారణ వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రాజెక్టు మేనేజర్ సెందిల్ కుమార్,వైద్య బృందం, ఎన్ హెచటిసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చాటూరులో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



- **43 కిలోల బర్త్‌డే కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కోనేటి**
- **పేదలకు అన్నదానం ఏర్పాటు**

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

పిచ్చాటూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకుని 43 కిలోల బర్త్?డే కేక్?ను ఎమ్మెల్యే కట్ చేసి కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు జరిపారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించి సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహాన్ని అందించారు.

# మలుపులో పొంచి ఉన్నప్రమాదం - పట్టించుకోని అధికారగణం

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం



నాగలాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న టిఆర?ర్ కళ్యాణమండపం మలుపులో కేబుల్ లైన్ల కోసం లోతైన గుంతలు తవ్వారు. సుమారు రెండు నెలలు కావస్తున్నా కేబుల్ కోసం తవ్విన గుంతలను పూడ్చకుండా వదిలేశారు. నాగలాపురం చెన్నై వెళ్లే ప్రధాన రహదారిలో, ద్వారకా నగర్ కాజువే వైపు వెళ్ళు వాహనాలు గుంత ఉన్న మలుపు వద్ద ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు తెలిపారు. మలుపులో ఉన్న గుంత తెలియక పలువురు పడి గాయపడ్డారని స్థానికులు తెలిపారు. అధికారులకు గ్రామస్తులు సమస్యను విన్నవించినా పట్టించుకోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. స్థానిక పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని మలుపులో ఉన్న లోతైన గుంతను పూడ్పించి ప్రమాదాలను నివారించాలని నాగలాపురం గ్రామవాసులు, వాహన చోదకులు కోరుతున్నారు.

# స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి -నివాళులర్పించిన పేట బ్రదర్స్ మిత్ర బృందం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



మన భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో అనేక పోరాటాలు చేసి జైలు శిక్షలు అనుభవించి, ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపనలో అనేక వేల మంది సైన్యానికి పోరాట స్ఫూర్తిని, ధైర్యాన్ని వాళ్ళ గుండెల్లో నింపి జైహింద్ మీ రక్తాన్ని ఇవ్వండి స్వాతంత్రాన్ని మీకు ఇస్తాను అనే రెండు గొప్ప నినాదాలతో అందరిలోనూ ధైర్యాన్ని నింపి మన భారత దేశ స్వాతంత్రం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి సుభాష్ చంద్రబోస్ చరిత్ర చాలా గొప్పది, ఇంతటి గొప్ప మహానుభావుల జయంతిని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ తరపున నివాళులర్పించడం చాలా సంతోషం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట.చిరంజీవి, తేజ, గంధం.శ్రీను, మనీ, కల్లిపూడి వెంకటేష్, నవీన్, లక్ష్మణ్, దినేష్, ముని చంద్ర, గోపి, జానీ, వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట శారద, నారాయణ, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు...

# పేదలకు అన్నం పెట్టడమే నిజమైన పండుగ

## యువనేత లోకేష్ జన్మదినాన తుడా.చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



రాష్ట్ర యువనేత, మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుభం ఈవెంట్స్ ఆధ్వర్యంలో బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి హాజరై పేదలకు స్వయంగా వడ్డించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..యువతకు ఐకాన్, అభివృద్ధికి నిదర్శనం నారా లోకేష్ కేవలం ఆర్భాటాలతో కాకుండా పేదల ఆకలి తీర్చే అన్నదానంతో లోకేష్ పుట్టిన రోజును జరుపుకోవడం అభినందనీయం. శుభం ఈవెంట్స్ నిర్వాహకులు తీసుకున్న ఈ నిర్ణయం చాలా స్ఫూర్తిదాయకం అని అన్నారు. లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రానికి మరింత సేవ చేసే శక్తిని దేవుడు ఆయనకు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శుభం ఈవెంట్స్ ప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు...

# ఉంజల్ సేవలో పద్మావతి అమ్మవారు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం పద్మావతి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎంఆర్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు

## మనహర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



శుక్రవారం చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా కొత్తగుంటలోని టిఎంఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మి 5 మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేపట్టారు. గురువులను సరస్వతి దేవి ప్రతి రూపంగా కొలిస్తే ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదుగుతారని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల వ్యవసాయానికి 9 గంటలు కరెంట్

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం



నాగలాపురం ట్రాన్స్కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పరిధిలోని నాగలాపురం, పిచ్చాటూరు, సత్యవేదు, వరదయ్య పాలెం మండలాలలోని రైతుల వ్యవసాయానికి ఇకపై 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రమేష్ చంద్ర తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ పరపర ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. రైతులు ఈ మార్పును గమనించి 9 గంటల విద్యుత్తు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పిల్లలతో తల్లిదండ్రులు సమయం కేటాయించాలి -ప్రిన్సిపాల్ పగడాల శ్రీదేవి

ప్రజాభూమి ప్రతినిధి–వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఇంటర్నేషనల్ శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ పగడాల శ్రీదేవి ఆధ్వర్యంలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా సెకండ్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా హ్యాపీ క్లబ్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులచే పలు రకాల గేమ్స్ బాల్ బ్యాలన్సింగ్ గేమ్స్,ర్యాంప్ వాక్,క్యాచ్ ద స్టిక్ గేమ్స్ నిర్వహించారు. ఈ గేమ్స్ లో ఇన్ అయినా తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పగడాల శ్రీదేవి మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్స్ లో "హ్యాపీ క్లబ్" అనేది విద్యార్థుల వికాసం కోసం మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని పెంపొందించడం కోసం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమమని విద్యార్థులలో చదువుతోపాటు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించడం, సృజనాత్మకతను వెలికితీయడం మరియు సామాజిక నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. దీని ద్వారా విద్యార్థులు తమ టీచర్లు మరియు తల్లిదండ్రులతో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతారని, తద్వారా వారు పాఠశాలలో మరింత ఉత్సాహంగా గడుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ ఇంచార్జ్ నిరంజన్, సి బ్యాచ్ ఇంచార్జ్ నరేష్, ప్రైమరీ ఇంచార్జ్ నజియా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ విజయ,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసం

**యుఎస్ లో ఎంఎస్ అడ్మిషన్ పేరుతో ఆన్‌లైన్ మోసం**

**రూ. 5,65,841/– నగదు కాజేసిన ఘటన**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి చిన్న గోవింద్ తెలిపిన వివరాల మేరకు తిరుపతి రూరల్ మండలం, ఉప్పరపల్లి గ్రామం, ఆమోగ్యవిల్లో ట్రీ అపార్ట్‌మెంట్, బి బ్లాక్ లో 308లో నివసిస్తున్న 49 సం. గల మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యూఎస్ లో ఎంఎస్ అడ్మిషన్ ఇప్పిస్తామని నమ్మించి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు కాజేసిన ఘటనపై కేసు నమోదు చేయడం జరిగింది. 2025 డిసెంబర్ నెలలో ఆమె కుమార్తె ఎంఎస్ చదువుల నిమిత్తం యూఎస్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా..ఇన్‌స్టాగ్రామ్ లో ఎంఎస్ కోసం వేగవంతమైన మార్గం ప్రోగ్రామ్'' అనే ప్రకటన కనిపించింది. ఆ ప్రకటన ద్వారా సంప్రదించగా..మెహరా, నితీష్, షేక్ సోన. తదితర వ్యక్తులు తాము అప్ గ్రాండ్ కో – ఆర్డినేటర్లు అని పరిచయం చేసుకొని గూగుల్ మీట్ ద్వారా వివరాలు తెలియజేశారు. సీట్ కన్ఫర్మేషన్, క్లాసెస్ స్టార్ట్ అవుతాయని నమ్మించి వివిధ తేదీల్లో ఫోన్ పే, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ మరియు ఎడ్యుకేషన్ లోన్ ద్వారా మొత్తం రూ. 5,65,841/– నగదును వారు ఫోన్ పే స్కానర్ ద్వారా తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం క్లాసులు ప్రారంభం కాకపోవడం, యూఎస్ యూనివర్సిటీ ద్వారా విచారణ చేయగా అడ్మిషన్ లేదని నిర్ధారణ కావడంతో మోసం జరిగినట్లు బాధితులు గుర్తించారు. ఈ ఘటన పై తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్?లో కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.చిన్న గోవింద్ దర్యాప్తు చేస్తున్నారు. సంబంధిత బ్యాంక్ అకౌంట్లు, మొబైల్ నెంబర్లు, డిజిటల్ ట్రాన్సాక్షన్ల పై సాంకేతిక ఆధారాలతో విచారణ కొనసాగుతోంది. ప్రజలు ఆన్‌లైన్ అడ్మిషన్లు, విదేశీ విద్య పేరుతో వచ్చే ప్రకటనల పై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్ , లింక్స్‌కు స్పందించవద్దని మోసం జరిగిన వెంటనే సైబర్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించడమైనది...



## పాంచజన్యలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ప్రజాభూమి,హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు వేడుకలను ప్రారంభించారు. చదువుల తల్లి సరస్వతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, పనినే దైవంగా భావించి ప్రతి పని ప్రారంభించినప్పుడు దైవ పూజతో మొదలుపెట్టడం ఆచారంగా వస్తోందని చెప్పారు. విద్యాభ్యాసం అక్షరాభ్యాసంతో జీవం పోసుకుంటుందని పేర్కొన్నారు. సరస్వతీ దేవి విద్యకు ప్రతిరూపమని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ, ఆసక్తి, అకుంఠిత దీక్షతో కష్టపడి చదువుకున్నప్పుడే అత్యున్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. మార్చి నెలలో జరగే పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరంలో కూడా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ కాల ను పాఠశాల యాజమాన్యం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్, సూపరిండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి

### గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రీసర్వే పనులను వేగవంతం చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే పథకం కింద చేపట్టిన రీసర్వే పనులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊబిచర్ల గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఊబిచర్లలో 4,966 ఎకరాల భూమి ఉండగా, పట్టా భూమి 2,730 ఎకరాలు ఉండ గా, మిగతాది ప్రభుత్వ భూమిగా ఉంది. ఇందులో భాగంగా రీసర్వే పనులను పరిశీలించి గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులు జారీ చేశారా అంటూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా చేయగా, నోటీసులు జారీ చేయడం జరిగిందని రైతులు తెలియజేశారు. ఇందులో భాగంగా పలువురి రైతుల పొజిషన్ తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో సర్వేనెంబర్ 56ను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లేవనెత్తిన సందేహాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పనులను సజావుగా నిర్వహించేందుకు రైతులంతా తగిన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ కోరారు. గ్రామ సర్వేయర్లు సజావుగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో వెట్రైజేషన్, వ్యాలిడేషన్ ను ఏ విధంగా చేస్తున్నారో కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లనాయక్, తహసీల్దార్ పుణ్యవతి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ల టీం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞాన దేవత, సరస్వతి దేవినీ ప్రార్థిస్తూ వసంత పంచమి వేడుకలు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని రుద్రంపేట బైపాస్ ఆర్మూర్ రోడ్డు ఉన్న శ్రీ బాలాజీ విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి వేడుకలు కరస్పాండెంట్ కోగంటి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వసంత పంచమి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం బాలాజీ విద్యా మందిర్ పాఠశాల లో కరెస్పాండెంట్ జగన్ మాట్లాడుతూ కొత్తగా పాఠశాలకు వచ్చి విద్యార్థుల కోసం ఈ పూజ కార్యక్రమం నిర్వహించి తలపెడు తున్నాం అన్నారు. ప్రతి సంవత్సరం నూతన విద్యార్థుల కోసం నిర్వహిస్తూ జ్ఞానదేవత సరస్వతి దేవిని ప్రార్థిస్తూ ప్రారంభమైందన్నారు. విద్యార్థులు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాల్లో పాల్గొని ఈ పండుగ ప్రాముఖ్య తను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పుష్పాలతో అందంగా అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం అలరించిందన్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో విద్య పట్ల మరియు సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించాయి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు హిందూపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తదితరులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. దీనికి ముందు స్థానిక ఎంజీఎం ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రంలో సైతం లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాస్ రావు, బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు భవిత కేంద్రంలో ఉన్న పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఎంతో హర్షదాయకమన్నారు. అనంతరం భవిత కేంద్రానికి ప్లేయింగ్ మెటీరియల్, విద్యాసామాగ్రి, వాటర్ డ్రం స్టేట్స్ అందజేశారు. అలాగే భవిత కేంద్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ పివిఆర్ గంగప్ప, టీడీపీ నాయకులు సునీల్, ఫాజిల్, పవన్, భవిత కేంద్రం ఐఆర్పీలు లలిత, నందిని ఆయా గంగరత్నమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు మిఠాయిలు, నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిల మధ్యన జరిపి జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చారు. మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థినిలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు నోటు పుస్తకాలు అందజేసి వారి విద్యకు ప్రోత్సాహం అందించారు.ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖలో నారా లోకేష్ చేపట్టిన విప్లవాత్మక మార్పులను వివరించారు. నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ విద్య ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయి పెంచేందుకు ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ బోర్డులు, పుస్తకాలు, యూనిఫార్ములు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు.పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.



## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### -సమయపాలన పాటించకపోతే చర్యలు

### -విభాగాల ఆకస్మిక తనిఖీలు కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో అన్ని విభాగాల అధికారులు వివిధ పనులు నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలను అందించాలని ఆయాఘ విభాగాల అధికారులకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశించారు. శుక్రవారం పురపాలక సంఘంలోని అన్ని విభాగాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలలో ఉన్న అధికారులను, సిబ్బందిని పుర సేవలపై ఆరా తీశారు. పట్టణ ప్రణాళిక విభాగంలో అందుబాటులో ఉన్న కంప్యూటర్లపై పరిశీలించారు. రీ సర్వే నిమిత్తం వచ్చిన మూడు కంప్యూటర్లు ఎక్కడ ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఆలస్యం చేయకుండా నాణ్యమైన సేవలను అందించాలన్నారు. ఎవరైనా సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట టిపిఓ అబ్దుల్ సత్తార్, కార్యాలయ మేనేజర్ సుధాకర్ ఉన్నారు.

## ప్రభుత్వ రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీలు సూచించారు. శుక్రవార పురపాలక సంఘం మేళాపురం మీ సేవా కేంద్రంలో ప్రభుత్వ పథకాల నుంచి వచ్చే రుణాల సద్వినియోగంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తిరువంతపురం సందర్శన- భారతదేశం అంతటా 1 లక్ష పి.యం.స్వానిధి రుణాలు పంపిణీ, పి.యం.స్వానిధి కింద క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పురపాలక సంఘం పరిధిలో పి.యం.స్వానిధి 2.0 నందు మొదటి, రెండవ, మూడవ ట్రెంచ్ లోన్స్ పెండింగ్ లోన్స్ క్రెడిట్ కార్డు లు మంజూరు చేసినట్టు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ క్రెడిట్ కార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. "లోక్ కళ్యాణ్ మేళా" పథకం గురించి విధి విధానాలు అన్నింటిని వీధి విక్రయదారులను వివరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మహిళా పట్టణ సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, మెప్మా సిబ్బంది, పట్టణ సమాఖ్య ఓ.బి.లు, ఆర్.పి.లు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ ను కలిసిన బిజెపి మాజీ మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి

ప్రజాభూమి, ధర్మవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి సత్య కుమార్ కు జిఎం శేఖర్, బిజెపి మాజీ మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. బిజెపి మాజీ మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి మంత్రి సత్య కుమార్ తో కాసేపు మాట్లాడారు. అరవింద్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ యాదవ్ ను విజయవాడలో ఆయన ఆయన కార్యాలయంలో కలవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ధర్మవరంలో కేంద్రీయ హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఇది సుమారు 22,000 మందికి ఉపాధి కల్పించనుంది. మౌలిక సదుపాయాలు, ఆలయాల అభివృద్ధి: రాంనగర్‌లో పలు అభివృద్ధి పనులు, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో నూతన 'వాహన మండపం' నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాగునీటి ప్రాజెక్టులు: నియోజకవర్గంలో తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి వాటర్ పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, వాటర్ లైఫ్ మిషన్ పనులను వేగవంతం చేశారు. విద్య & సంక్షేమం: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 2,087 మంది పేద విద్యార్థుల పరీక్ష ఫీజులను రూ.2.60 లక్షలు మంత్రి వ్యక్తిగతంగా భరించారు. గ్రామీణ అనుసంధానం: ముదిగుబ్బ మండలంలో రాల్లానంతపురం నుండి కొడవండ్లపల్లి వరకు గంగిరెడ్డిపల్లి మీదుగా కొత్త కాజ్‌వే వంతెనను ప్రారంభించారు, ఇది రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తుంది. ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపట్టారు.



## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డైరీ మరియు రైతు లోకాల పత్రికలను ఆవిష్కరణ

### ఆవిష్కరించిన అనంతపురం జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ రవి, బి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు.

ప్రజాభూమి, పుట్లూరు



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతు సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తూనే మరోవైపు న రైతాంగానికి సంబంధించిన వ్యవసాయంలో వచ్చే మార్పులు నివారణ తదితర రైతులకు ఉపయోగపడే అనేకమైన కథనాలతో ప్రతి సంవత్సరం విడుదల చేస్తున్న రైతు డైరీ మరియు రైతు లోకాల పత్రికలను ఈరోజు అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఏ కాటమయ్య మరియు జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొని ఆవిష్కరించడం జరిగినది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి గారికి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించడం జరిగినది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం అనేక కష్టాలను ఓర్చి పంటలు పండిస్తుంటే పంట చేతికి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దళారులు కుమ్మక్కై పంటలు ధరలను అమాంతం తగ్గించి, రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని కరువు ప్రకృతి వైపరీత్యాలను జయించి పంటలు పండించి ఇలాగా గిట్టుబాటు ధరలు లేక నష్టపోతుంటే ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం రైతులను ఆదుకోవడానికి వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షుడు బండి రామకృష్ణ, అర్గనైజింగ్ కార్యదర్శి పి.వన్నారెడ్డి,రైతు సంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడీ,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.టి.రామాంజనేయులు, నీళ్ల పాల రామకృష్ణ రైతు జిల్లా నాయకులు వెంకటరాముడు,రైతు సంఘం జిల్లా నాయకులు మధు యాదవ్,శ్రీకాంత్, మహిళారైతు సంఘం నాయకురాలు లలితమ్మ, రైతు సంఘం పుట్లూరు మండల నాయకులు పూలరంగడు, రైతు సంఘం నార్పల మండల నాయకులు పెద్ద పెదయ్య, సంజీవరాయుడు పెద్దన్నమరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం పూలకుంటలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి జి.కృష్ణయ్య పంట నమోదు కార్యక్రమాన్నిధ పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసమ్మ అనే రైతు పొలంలో సర్వే నంబర్ 373-1లో 2.16 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. పంట నమోదు చేయు విధానం, సాగు వివరాలు, ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతు సేవా కేంద్రం సిబ్బందికి రబీ పంట నమోదును ఫిబ్రవరి కార్యక్రమాన్ని 20వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌లో కంది పంటను సాగు చేసిన రైతులు పంటల కొనుగోలు కోసం రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది సువర్ణ, రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి..

### తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదు:మాసపల్లి సాయికుమార్

ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ బలోపేతానికి అందరూ ఐక్యమత్యంతో కృషి చేయాలని శుక్రవారం 12వార్డు లోనికోట వీధిలో వార్డ్ పరిశీలకులుగా నియమితులైన సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. అత్తర్ చాంద్ బాషా, గూండా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మాసపల్లి సాయికుమార్ మాట్లా డు తూ.. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అనుబంధ విభాగాల, వార్డ్ వైఎస్ఆర్సిపి కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రంలో కూట మి నాయకులు వైయస్సార్సీపిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలతో వైసిపి నాయకులపైన, పార్టీ సానుభూతిపరులపై కేసులు పెడుతున్నారన్నారు. తద్వారా పార్టీని బలహీనపర్చాలన్న వారి లక్ష్యం మాత్రం నెరవేరదన్నారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికే పంపిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో సానుభూతి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయి కుమార్, కౌన్సిలర్ అత్తర్ జిలాన్ బాషా, గూండా ఈశ్వరయ్య, ఇక్బాల్, సూర్యనారాయణ, ఖలీల్, నారాయణస్వామి, షాకీర్,మహేష్, రెడ్డమ్మ, లక్ష్మీనారాయణ. ప్రసాద్. అకులప్ప. ఓబి. పూనా రఫీ. నాగేంద్ర, ఇర్ఫాన్, రామాంజనేయులు, వల్లభ, జహీర్, భరణి, జిలాన్, అశోక్, ఏసీ ఇర్ఫాన్, రామ్మోహన్, లోనికోట వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి :ముగిసిన వర్క్‌షాప్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి సూచించారు. జోన్ -4 బోధనేతర సిబ్బందికి వివిధ అంశాలపై జరుగుతున్న రెండు రోజుల వర్క్ షాప్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ, భోదనేతర సిబ్బంది శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే కార్యాలయ నిర్వహణ మరింత సమర్థవంతంగా, సులభతరంగా ఉంటుందని తెలిపారు. "కార్యాలయ నిర్వహణ – వ్యక్తిగత అభివృద్ధి" అంశంతో పాటు వివిధ అంశాలపై రెండు రోజులపాటు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం పాల్గొన్న సిబ్బందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విషయ పరిజ్ఞానంపై ప్రసంగించిన విశ్రాంత పరిపాలన అధికారులు పి.జయ చంద్రుడు, శ్రీనివాసులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.వెంకటేశులు, పీఎం ఉష పథకం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండలంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, పుట్లూరు



పుట్లూరు మండల కేంద్రంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకే జన్మదినని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలోని ప్రతి గ్రామము నుండి కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరూ కలిసి కేకులు కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త జి. రామ బ్రహ్మయ్య, ఎల్కే చెన్నారెడ్డి, జయచంద్ర, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## నింకంపల్లి రహదారి విస్తీరణకు రంగం సిద్ధం

### -మాస్టర్ ప్లాన్ తప్పిదాల సరిదిద్దే యత్నాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని మాస్టర్ ప్లాన్ లో ఉన్న తప్పిదాలను సరిదిద్దే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బెంగళూరు రోడ్డు నుండి నింకంపల్లి రో డ్డు వరకు 60 అడుగుల రోడ్డు విస్తీరణకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ ను సవరించి బెంగళూరు రోడ్డు నుంచి నింకంపల్లి రోడ్డు వరకు 60 అడుగుల రహదారిగా విస్తరణ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే ఈ రహదారి విస్తరణ పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, జిల్లా సమైక్య పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీడీపీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్, టీడీపీ నాయకులు ఫాజిల్, రామాంజి, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,opposite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

## వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

విద్యాశాఖమంత్రి నారా లోకేష్ జన్మదిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా గిరిజన వృద్ధులకు చీరల పంపిణీ మరియు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. కోయిలగూడెం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ , మేఘూలాదేవి, సుభాని, ఉప్పటి వెంకట్రావు, చిన్నబాబు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి దుర్గారావు, పడమట రవికుమార్, ప్రణీత్, శ్రీనివాస్ దొర, నరేష్ చౌదరి, రాజు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు,చీరలు పంపిణీ చేశారు. మండలంలోని ముంజలూరు పంచాయతీ కన్నారుపాడు, ఉర్రింక గ్రామాలలో రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, బుట్టాయిగూడెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి డైరెక్టర్ మడకం కనపరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ దెయ్యాల కృష్ణమోహన్, జారం కృష్ణ,తెల్లం వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారుకు ఈతకోట, దేవరపల్లి నాయకుల కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - ఈతకోట వద్ద గోరింకల డ్రైన్‌పై నాలుగు లైన్ల బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.90 కోట్ల నిధులు మంజూరు చేయడంపై ఈతకోట, దేవరపల్లి గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కీలకమైన పనికి నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కి గ్రామ ప్రజల తరఫున తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఈతకోట, దేవరపల్లి గ్రామాల్లో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోతాయని, ప్రజలకు, వాహనదారులకు మరింత సౌకర్యం కలుగుతుందని నాయకులు



పేర్కొన్నారు. అలాగే ఈ పనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీను, ఈతకోట సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మాసాబత్తుల ఆనందరావు, గ్రామ అధ్యక్షుడు మిరియాల రాము, ఆత్మ కమిటీ డైరెక్టర్ మట్ట వెంకట రమణ, కట్టా శ్రీనివాస్, దేవరపల్లి నాయకులు గంధం రామాంజనేయులు, నామల రాంబాబు, చిట్టూరి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యుడు మానే ప్రసాద్, టీడీపీ నాయకులు గోపిశెట్టి నాగేంద్ర, మార్గాన నాగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ క్రాప్ చేసుకోకపోతే ధాన్యం అమ్ముకోవడం కష్టమే

ఏ డి ఏ మురళీకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రైతులందరూ తక్షణమే ఈ క్రాప్( ఈ పంట) చేయించుకోకపోతే ఈ రబీ సీజన్లో ధాన్యాన్ని విక్రయించుకోవడం కష్టమని పాలకొల్లు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి మురళీకృష్ణ తెలిపారు. ఈ క్రాప్ చేసుకోవడం వల్ల క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకం వర్తిస్తుందని, రైతులకు సంబంధించిన ఏ ప్రభుత్వం పథకం అయినా వర్తించాలంటే ఈ క్రా ఫ్ తప్పనిసరి ఆయన తెలిపారు. రైతులు అందుబాటులో లేకపోతే కౌలు రైతులు ఈ



క్రాప్ చేయించుకుని ఈ ప్రయోజనాలు పొందచ్చని తెలిపారు. ఫిబ్రవరి నెల లోపు తప్పక సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకులకు ద్వారా చేయించుకోవాలని తెలిపారు. పాలకొల్లు, ఆచంట, పోడూరు మూడు మండలాల్లో ఇప్పటి వరకు 70% వరి నాట్లు పూర్తయ్యాయని మిగిలినవారు కూడా పూర్తి చేసుకోవాలని, అలాగే ఈ క్రోప్ 10 శాతం మాత్రమే చేసుకున్నారని వెంటనే రైతులందరూ ఈ క్రోప్ చేయించుకోవాలని కోరారు. ఎం టి యు 112, పి ఆర్ వన్ టూ సిక్స్, 11 56 రకాలు నాట్లు వేసుకున్నారని తెలిపారు. వరి నా ట్లు వేసుకునేవారు దమ్ములో ఎకరానికి రెండు బస్తాలు సింగిల్ సూపర్ ఫాస్పేట్, ఒక బస్తా యూరియా, అర బస్తా ఫొటస్ ఎరువులు వేసుకోవాలని మురళీకృష్ణ వివరించారు.

## ప్రాంతీయ స్థాయికి ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామానికి చెందిన విద్యార్థులు మండల స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ కనబర్చి ప్రాంతీయ ( ఏడు జిల్లాల)స్థాయికి ఎంపికయ్యారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఈదర మెయిన్‌లో 4వ తరగతి చదువుతున్న ఆవల కోమలి, ప్రజాపత్ నిర్మా, దొండపాటి సంకీర్తన, అలాగే మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎస్. కార్తీక్ ఈ విజయాన్ని సాధించారు. కాకినాడ రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. స్పెల్ బీ నైపుణ్యాల్లో




శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు రామిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని సిహెచ్ కృపావతిలను ఈదర క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్. శారద, సెక్రటరీ ఎండి. జహీరుద్దీన్, మండల విద్యాశాఖ అధికారులు ఎస్. హేబేలు, కె. ఆనంద్ కుమార్ అభినందించారు.

## పశ్చిమ ఏజెన్సీలో
## ఒకవైపు చలి... మరొకవైపు పులి...

- భయంతో వణుకుతున్న గిరిజనం...
- మూడు రోజుల్లో నాలుగు ఆవులు హతం.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ప్రశాంతమైన పశ్చిమ ఏజెన్సీ ప్రాంతాన్ని గత మూడు రోజులుగా పెరిగిన చలి తీవ్రత తో పాటు ఒక భారీ బెంగాల్ టైగర్ తన కదలికలతో భయాందోళనలకు గురిచేస్తుంది. బుట్టాయగూడెం మండలంలోని అంతర్వేదిగూడెం, నాగులగూడెం పరిసర ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కనిపిస్తున్న పెద్ద పులి సంచారం, అది సంహరిస్తున్న గోవుల సంఖ్య స్థానిక గిరిజనాన్ని భయంతో వణికిస్తుంది. దట్టమైన అడవుల్లో తిరుగాడే క్రూర మృగం జనావాసాలకు సమీపంలోని పంట పొలాల్లోకి చొరబడటంతో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయభయంగా జీవిస్తున్నారు. అంతర్వేదిగూడెం, నాగులగూడెంకు చెందిన కొవ్వాసి బుచ్చిరాజు, మల్లం కాంతమ్మలకు



చెందిన నాలుగు ఆవుల పై దాడి చేసి చంపడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పెద్దపులి సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమై, పెద్దపులి పాద ముద్రలు సేకరించి, పులివేనని నిర్ధారణ చేసి గత మూడు రోజులుగా ఆ పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవగాహన కల్పిస్తున్నారు. అటవీశాఖాధికారులు పులి కదలికలు గమనించేందుకు నాగులగూడెంలో మల్లం కాంతమ్మ జీడి మామిడి తోట, ఆ సమీపంలోని చెరువు వద్ద, తదితర పలుచోట్ల ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో ఫారెస్ట్ సిబ్బంది ఏర్పాటు చేసిన ట్రాప్? కెమెరాలకు శుక్రవారం పెద్దపులి కదలికలు చిక్కాయి. వేటాడి తెచ్చుకున్న ఆవులు తింటూ ఒకచోట, చెట్ల మాటను కదులుతూ మరొకచోట, విశ్రాంతిగా పడుకుంటూ ఒకచోట పెద్దపులి కదలికలు నిఘానేత్రంలో నమోదయ్యాయి. పగలు దట్టమైన పొదల్లో దాగి ఉండి, రాత్రి సమయాల్లో తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అటవీశాఖాధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పులి కదలికలను బట్టి అంతర్వేదిగూడెం సమీపంలోని గుమ్మడి కొండకు చేరుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అవసరమైతే తప్ప రాత్రిపూట ప్రజలెవరు బయటకు రావద్దని, పొలాల్లోకి ఒంటరిగా వెళ్లవద్దని మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. పెద్దపులి ఈ ప్రాంతం నుండి వెళ్ళిపోయింది అని అటవీశాఖ అధికారులు స్పష్టమైన సమాచారాన్ని అందించేంతవరకు పశ్చిమ ఏజెన్సీ ప్రాంత ప్రజలు చలితోపాటు, పులి భయంతో గజగజ వణుకుతూనే ఉంటారు.

## విద్యా బాల మందిర్‌లో వసంత పంచమి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

కొత్తపేట - డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో వసంత పంచమి, చదువుల తల్లి జ్ఞాన సరస్వతీదేవి జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాలలో గల సరస్వతి దేవి విగ్రహానికి విద్యార్థినీ విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూలు పండ్లు వివిధ రకాల ప్రసాదాలు తో దేవి తల్లిని పూజించి వేడుకున్నారు. ఎంతో పవిత్రమైన ఈరోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కరస్పాండెంట్ రామోజు అనురాధ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారత్ దేశ స్వాతంత్రం సాధించటం లో ముఖ్యులు అయినా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ని మండల కేంద్రమైన తాళ్లపూడి లోని సెయింట్ యుజిన్ స్కూల్ నందు ఫాదర్ జాన్ బ్రిటో అద్వర్యం లో నిర్వహించారు. ఫాదర్ ఆరోన్ మాట్లాడుతూ నేతాజీ బ్రిటిష్ ప్రభుత్వానికి గడగడ. లాడించారని, నేతాజీ స్వాతంత్రం గురించి ఇచ్చిన పిలుపు, డిమాండ్ల ఫ్ల కార్డులను ప్రదర్శించారు. ఆయన స్ఫూర్తి తో ఆజాద్ హిండ్ ఫౌజ్ అనే దళాన్ని ఏర్పాటు చేసిన ధైర్యమున్న వ్యక్తి అని అన్నారు. కార్యక్రమం లో బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాల సేవల మెరుగుదలకు అదనపు డైరెక్టర్ తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



మంగళగిరిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న మాతృ ఆరోగ్య సేవల అదనపు డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ బుధవారం ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలను సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ నమోదు వ్యవస్థ, ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డులు, ఆరోగ్య సమాచార నిర్వ హణ వ్యవస్థ, సురక్షిత ప్రసవాల క్యాలెండర్‌తో పాటు బాహ్య, అంతర్గత వైద్య సేవలు, ప్రస వాల నమోదు వివరాలను ఆన్లైన్ ద్వారా ధృవీకరించారు. ప్రాథమిక వైద్యశాలలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రసవాల సంఖ్యను మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించడంతో పాటు, మాతృ, శిశు ఆరోగ్య సేవలను ఇంకా మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

## ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు



మండల కేంద్రమైన కుకునూరులో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడు కలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములి సెట్టి యుగంధర్, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు బిజెపి నాయకులు బాల మనకంట ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెచ్చిన, తండ్రికి తగ్గ తనయుడు యువ నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు ఈ వేడుకల్లో కూటమి నాయకులు ములిసెట్టి నరేష్ సొసైటీ మాజీ అధ్యక్షులు రావు శ్రీనివాసరావు ఊట్కూరు రాజారావు గడ్డికొప్పులు సీతయ్య ఒలేటి వెంకటేశ్వరరావు బాలాజీ రాము సతీష్, ముత్యాలరావు సురేష్ డాక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని శుభ శేఖర్ సూచించారు. ఆగిరిపల్లి శుక్రవారం నూజివీడు రోడ్ లోని పెట్రోల్ బంక్ సమీపంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పించా రు.హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా రక్షణ లభిస్తుందని, ప్రాణనష్టం తగ్గుతుందని తెలిపారు. వేగ నియంత్రణ, లైసెన్స్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటన ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## కార్యకర్తలే దేవుళ్ళుగా భావించేది ఒక్క తెలుగుదేశం పార్టీయే

- జిల్లా మంత్రి పార్థసారథి
- ఘనంగా జిల్లా అధ్యక్షుడిగా బడేటి చంటి ప్రమాణ స్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కార్యకర్తలే దేవుళ్ళుగా భావించేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టిస్తోన్న ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం కల్పించేందుకు పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక ఆలోచనతో ముందుకెళ్తున్నారని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. రాజకీయాల్లో బడేటి అంటే ఒక బ్రాండ్? అని, అటువంటి కుటుంబానికి చెందిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరుకు సమీపంలోని క్రాంతి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డితో పాటూ మిగిలిన కార్యవర్గ సభ్యులతో మాజీ అధ్యక్షులు, ఆప్కాబ్? చైర్మన్? గన్ని వీరాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పార్థసారధి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత జిల్లా అధ్యక్షులు బడేటి చంటికి పలు ప్రాంతాల్లో అపూర్వ స్వాగతం లభించింది. సభాప్రాంగణానికి చేరుకున్న ఆయనకు అభినందనలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు పోటీపడడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. సభ ప్రారంభానికి ముందు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్? విగ్రహానికి ఏలూరు ఎంపి పుట్టా మహేష్? కుమార్?, జిల్లా అధ్యక్షులు బడేటి చంటితో పాటూ పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్? జన్మదినోత్సవం సందర్భంగా భారీ కేక్?ను కట్? చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ అందర్నీ ఏకతాటిపైకి తీసుకెళ్ళే విధంగా జిల్లా పార్టీ రథసారధి బడేటి చంటి పాటుపడాలని సూచించారు. అందుకూ అందరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అప్పుడే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యసాధన దిశగా పార్టీని విజయపథంలో



నడిపేందుకు శక్తియుక్తులు సరిపోతాయన్న ఆయన, వైసిపి చేస్తోన్న కుయుక్తులను, విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్? కుమార్? మాట్లాడుతూ దేశంలో పటిష్టమైన సంస్థాగత నిర్మాణం ఉన్న పార్టీల్లో బిజేపి మొదటి స్థానంలో ఉంటే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకే ఆ స్థాయిలో సంస్థాగతంగా మంచి బలం ఉందని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి సారథ్యంలో నూతన పార్టీ కార్యవర్గం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సమన్వయం, సమర్థత, సమాలోచనలతో తెలుగుదేశం పార్టీని ఏలూరు జిల్లాలో తిరుగులేని శక్తిగా నిలిపేందుకు అందరి సహకారంతో పాటుపడతానని పేర్కొన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తల మనోభావాలు కాపాడే విధంగా అత్యంత నిబద్ధతతో ముందుకెళ్తానన్నారు. ఒకపక్క టిడిపిని బలోపేతం చేస్తూనే,,, మరోపక్క కూటమి సఖ్యతను కాపాడే లక్ష్యంతో బాధ్యతాయుతంగా పనిచేస్తానని చెప్పారు. ఇదేక్రమంలో పార్టీ ప్రతిష్టతను మరింత ఇనుమడింపచేసే దిశగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ శ్రమను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్? మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను తొలినుండి మోస్తూ వచ్చిన వారికి భవిష్యతులో ప్రాధాన్యత కల్పించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. కూటమి అంటే టిడిపి, బీజేపి, జనసేన మాత్రమేనన్న ఆయన ఇతర పార్టీల వారెవరూ కాదంటూ నొక్కివక్కాణించారు.ఏలూరు పార్లమెంటరీ కమిటీ విజయవంతమైన కమిటీగా క్రమశిక్షణతో ముందుకెళ్ళాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టతకు తమ కమిటీ శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని చెప్పారు. ఇంకా సభలో జోన్? - 2 పరిశీలకులు మందలపు రవి, ఎమ్మెల్యేలు సొంగా రోషన్? కుమార్?, పితాని సత్యనారాయణ, రాష్ట్ర మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్?పర్సన్? పీతల సుజాత తదితరులు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీకి మరిన్ని విజయాలు చేకూర్చే విధంగా చిత్తశుద్దితో కృషిచేయాలని సూచించారు. అనంతరం మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులను జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత 7 నియోజకవర్గాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ గజమాలలు, దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలతో జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, జెడ్పి చైర్?పర్సన్? ఘంటా పద్మశ్రీ, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్?, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు,మాజీ ఎమ్మెల్యేలు అంబికా కృష్ణ, ఘంటా మురళీ రామకృష్ణ, ట్రైకార్? చైర్మన్? బొరగం శ్రీనివాస్?, ఆర్టీసి విజయవాడ జోన్? - 2 చైర్మన్? రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎఎంసి చైర్మన్? మామిళ్ళపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్? పెద్దిబోయిన శివప్రసాద్?, దెందులూరు ఎఎంసీ చైర్మన్? గారపాటి రామసీత, కో ఆప్షన్ సభ్యులు ఎస?ంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం పలువురు పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

శనివారం 24, జనవరి 2026


## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం.




ప్రజాభూమి ప్రతినిధి–అల్లవరం

అమలాపురం అల్లవరం మండలం మొగలమూరు పంచాయతీ శిరిగట్లపల్లి లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు.అగ్ని ప్రమాదంలో పల్లి ఏసుబాబు కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు.విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు శుక్రవారం సాయం అందించారు. బాధిత కుటుంబాలకు,మంచం,వంటసామాగ్రి,నిత్యావసర సరుకులు, దుస్తులు, కూరగాయలను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేశారు.సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రొక్కాల చిన్ని,వెన్నపు రవి, చిలకపాటి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పరమట రాజేష్,విప్పర్తి రమేష్,కుంచే అర్జున్,దాసరి అంజి,కొంకి మునింద్ర,పరమట మురళీ కృష్ణ,పరమట నాగరాజు,పోలినాటి భీమేష్, ముత్తాబత్తుల గణేష్, మణికంఠ,నూకపెయ్యి మనోజ్ కుమార్,వాకపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రాలేని దివ్యాంగ పిల్లలకు ఇంటి వద్దకే పోషకాహారం అందించాలి




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – పాఠశాలలో నమోదు అయి వికలాంగత్వం కారణంగా తరగతులకు హాజరుకాలేని దివ్యాంగ పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే పోషకాహారం ఇంటి వద్దకే పంపిణీ చేయాలని పారసంస్థ సిబిఆర్ కోఆర్డినేటర్ బదుగు మహిమారావు కోరారు. శుక్రవారం రావులపాలెం మండల భవిత సెంటర్?లో దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు కేర్ గివర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహిమారావు, దివ్యాంగ చిన్నారుల పోషణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. దీనిపై స్పందించిన మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాసరాజు, మండలంలో పాఠశాలల్లో నమోదైన దివ్యాంగ పిల్లల వివరాలు తెలియజేస్తే, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి గుడ్లు, బియ్యం ఇంటి వద్దకు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాంప్ అడ్వకేసి కోఆర్డినేటర్ బదుగు సుబ్బాయమ్మ దివ్యాంగుల హక్కులు, 2016 దివ్యాంగుల చట్టం, సదరం సర్టిఫికెట్ మార్పులపై అవగాహన కల్పించారు. ఫిజియోథెరపిస్ట్ డా. నల్లి సంగీత తల్లిదండ్రులకు ఫిజియోథెరపీ కిట్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు దుర్గా, పాప, పారా సంస్థ బ్లాక్ కోఆర్డినేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా లో రబీ సీజనుకు సరిపడా యూరియా స్టాకు ఉంది

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ జిల్లాలో దాళ్వా 2025-26 కు అన్ని రకముల పంటలకు గాను 35576 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉన్నది.అలాగే జనవరి 2026 వరకు 23,497 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 20102 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగినది. కాగా జనవరి 23 తేది నాటికి 4850 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉంచడం జరిగినది.ప్రస్తుతం ప్రైవేటు రిటైల్ డీలర్లు వద్ద 2409 మెడికన్నులు పిఎసిఎస్ వద్ద 625 మెట్రిక్ టన్నులు రైతు సేవ కేంద్రమములలో 1182 ఎం టి ఎస్ , ప్రైవేటు హోల్ సేలు డీలర్లు వద్ద 39 ఎంటీఎస్ మరియు ఎపి మార్క్ఫెడ్ వద్ద 435 ఎం టి ఎస్ వెరసి 4216 మెట్రిక్ టన్నులు యురియా జిల్లా లో అందుబాటులో ఉంచడం జరిగినది.



జిల్లా లో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదు. అవసరమైన యురియా సరఫరా సంతృప్తికరంగా ఉన్నది. కనుక రాబోయే పంట కాలం లో కుడా యురియాకు ఎటువంటి కొరత రాదని తెలియపరచడమైనది.శుక్రవారం రోజు ఆర్ ఎఫ్ సి ఎల్ రేక్ ద్వారా 1226 మెట్రిక్ టన్నులు జిల్లాకు వచ్చిన యూరియ ను మండలాలలోని ప్రైవేటు రిటైల్ డీలర్ల కు, పిఎసిఎస్ కు రైతు సేవ కేంద్రమముల కు సరఫరా చేయబడుతుంది. రైతు సోదరులకు తెలియచేయడం ఏమనగా, ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తా పై ముద్రించిన ఎం. ఆర్. పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు పొందవలెను. నూతనంగా రూపొందించిబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా , నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకు రావడం జరిగినది. ప్రస్తుతం 702 లీటర్ల నానో యూరియా రైతు సేవ కేంద్రమములలో అందుబాటులో ఉంచడం జరిగినది. ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయి.ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపు చేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల, వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.

## పోలీసులకు యూనిఫామ్ బట్టలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రాష్ట్ర విద్యా శాఖా మంత్రి లోకేష్ జన్మదినోత్సవం సందర్భం గా తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన ఎఫ్రాయిమ్ ఇంటర్నేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిషప్ విలియమ్స్, తాళ్లపూడి మండల పోలీస్ ఉద్యోగులకు యూనిఫామ్ లను అందచేశారు. మలకపల్లి లో జరిగిన కార్యక్రమం లో టీడీపీ ప్రముఖులు మధ్య ఈ పంపిణీ చేపట్టారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, బిషప్. విలియమ్స్ తో పాటు, మధు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

- నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీరామగిరి రామాలయంలో అర్చన
- ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు
- మహిళలకు చీరల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి సమక్షంలో మండలంలో వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మరియు రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం శ్రీరామ గిరి




రాములవారిని దర్శించుకొని, మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరు మీద అర్చన జరిపించారు. శ్రీరామగిరి దేవస్థానం యొక్క విశిష్టత గురించి శ్రీరామ గిరి రామాలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే ఈ పురాతన దేవాలయాన్ని టూరిజముగా తీర్చిదిద్దే విధంగా శ్రద్ధ తీసుకోవాలని, అలానే



కనెక్టివిటీ రోడ్డు ని శాంక్షన్ చేపించమని ఆయన కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వడ్డీగూడెం పాఠశాలలోని విద్యార్థులకు, రేకపల్లి గ్రామంలోని కేజీబీవీ విద్యార్థులకు పుస్తకాలు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి, యువత భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేశ్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని, విద్యార్థుల చదువుపై లోకేష్ కు ఉన్న ఇష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆయన పుట్టినరోజున పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రేఖపల్లి ప్రధాన కూడలి వద్ద నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మెన్ పెందుర్తి సుదర్శన రావు, కమిటీ సభ్యులు, టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మండల టీడీపీ నాయకులు ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావు, ముత్యాల సిద్దు, బీరపు ప్రకాశరావు, గొంది చంద్రయ్య, జంగాల మల్లికార్జునరావు, మామిడి రాజు, బొర్రా ఆది, కూటమి నాయకు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు ఎంవి.డి.ట్రస్ట్ అధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### టీడీపీ భవిష్యత్ నాయకులు లోకేష్ ...ముప్పిడి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఎన్డీయే కూటమి లోని టీడీపీ అద్వర్యం లో ప్రజలకు రాజకీయ సేవలే కాకుండా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం మంచి ఆలోచన, మంచి సేవా కార్యక్రమం అని ఆంధ్ర సుగర్స్ సి.ఎం.డి. పెండ్యాల అచ్చిబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, మలకపల్లి లోని ఎం.వి.డి.ట్రస్ట్ ద్వారా రాష్ట్ర ఐ.టి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మలకపల్లి లో భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే కార్యక్రమం లో పాల్గోన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, టీడీపీ కి భవిష్యత్ నాయకులు లోకేష్ బాబు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం లో అనేక సేవ కార్య క్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజల అభివృద్ధి పైనే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా ఎన్డీయే కూటమి నాయకుల దృష్టి సారిస్తున్న ఫలితమే మలకపల్లి లో ఎం.వి.డి.టి ద్వారా చేపట్టే మెగా వైద్య శిబిరాలే నిదర్శనమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మలకపల్లి గ్రామం లో మలకపల్లి విలేజీ డెవలప్ మెంట్ ట్రస్ట్ అద్వర్యం లో ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఏర్పాటు చేసిన మంత్రి లోకేష్ జన్మదినోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అచ్చిబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. వివిధ విభాగాల వైద్య శిభిరాలని అచ్చిబాబు ప్రారంభించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన కాన్సర్ స్కానింగ్ పరీక్షా విభాగం కల వాహనాన్ని కూడా ఆయన సందర్శించారు. మెగా రక్త దాన శిబిరం లో యువకులు రక్తదానం చేశారు. అనంతరం



లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకు ను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి, నియోజకవర్గం లోని ఎన్డీయే కూటమి నాయకుల సమక్షం లో అచ్చిబాబు కేకుకటింగ్ చేశారు. మండలం లోని అన్ని గ్రామల నుండి ప్రత్యేక వాహనాలు ద్వారా అనేక మంది వచ్చి వుచిత వైద్య శిబిరాన్ని వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమం లో కొవ్వూరు నియోజక వర్గ నాయకులు కంటమని రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, సురేష్, చిన్ని, రంగారావు, తాళ్లపూడి కి చెందిన నాయకులు సిద్దా దుర్గారావు, మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాల రావు, పలుగ్రామల నుండి నాయకులు నామన పరమేశ్వరరావు, కోటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, నాయుడు హనుమంతరావు, నాగు, కోడి శంకరం, మద్దిపాటి ప్రకాశం, మద్దుకురి శ్రీను, సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ రామారావు, అన్నమరెడ్డి సత్తిబాబు, సోమ శేఖర్, రమణ, రాంబాబు, తిగిరిపల్లి గోపి, కనకరత్నం, కాకర్ల శ్రీను, నామన బూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాలలతో భిక్షాటన, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- బాలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

బాలలతో భిక్షాటన, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. మిషన్ వాత్సల్య పథకం, జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధ్యక్షతన జరిగింది. జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ అధికారులు, జిల్లా పరిషత్, పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా క్రీడా అభివృద్ధి, కార్మిక శాఖ అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, బాల సంరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు తొలుత జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో మిషన్ వాత్సల్య పథకం అమలు, శిశు గృహాలు నిర్వహణ, దత్తత ప్రక్రియ, పీఎం కేర్ చిన్నారులు, సఖి వన్ స్టాప్ సెంటర్ ప్రగతి వివరాలు, చిన్నారుల భిక్షాటన, చైల్డ్ లేబర్, బాల్యవివాహాల బారినుంచి తప్పించేందుకు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. అనంతరం 2025 సంవత్సరానికి సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో బాలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బాలలతో ఎక్కడ భిక్షాటన అనేది జరగకుండా చూడాలన్నారు. వేరే వేరే ప్రాంతాల నుంచి ఒక మాఫియాగా ఏర్పడి బాలలతో భిక్షాటనం చేయిస్తున్నారన్నారు. భిక్షాటన ముసుగులో మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్నారని, ఇటువంటి వారిపై పోలీస్ శాఖ ద్వారా ఉక్కుపాదం




మోపాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో భిక్షాటనం చేసే చిన్నారులను గుర్తించి వారికి వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని,పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగడానికి గల కారణాలు తెలుసుకొని, గ్రామస్థాయి నుంచి బాల్యవివాహాల నిర్మూలనకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. బాల్యవివాహాలు చేసే వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసుకుని విధిగా డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ – 1098 ను విస్తృత ప్రచారం చేయడంతో పాటు అన్ని సినిమా హాల్స్ వద్ద ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ కేర్ హోమ్ లో ఉంటున్న బాల బాలికలకు అందుతున్నా వసతులపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. బాలల సంరక్షణకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు జిల్లాలో సక్రమంగా అమలు చేసేలా వివిధ శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సతీష్ కుమార్, వైద్య ఆరోగ్యం, విద్య, మున్సిపల్ కార్పొరేషన్, ఐసీడీఎస్ లోని వివిధ విభాగాల అధికారులు, సఖి వన్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం, రావులపాలెం మండలాల్లో ఎంఎస్ఎంఈ లబ్ధిదారుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రావులపాలెం – చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను గురువారం నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆత్రేయపురం మండలం నుంచి 40 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 26 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం రావులపాలెం మండలం నుంచి 66 మంది దరఖాస్తు చేయగా, 25 మంది లబ్ధిదారులు మాత్రమే ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారు. అర్హులైన అభ్యర్థులను ఆయా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకునేందుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం ఎంపీడీఓ రామన్, రావులపాలెం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంఎస్ఎంఈ ట్రైనర్లు శ్రీనివాస్, లెదం కేశవ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానశక్తికి మూలం సరస్వతీ ఆరాధన

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



ప్రతివ్యక్తిలో జ్ఞానశక్తి వృద్ధి చెందడానికి సరస్వతీదేవి ఆరాధన ఎంతగానో ఉపయోగపడుతుందని. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ పురాణ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. తాళ్లపూడి కరిబండి విద్యాసంస్థల ప్రాంగణంలో శ్రీ పంచమి వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాథ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరస రాధాకృష్ణ అతిథిగా పాల్గొని శ్రీ పంచమి విశిష్ఠతను వివరించారు. సామూహిక నామ స్మరణ చేయించారు. విద్యార్థులను ప్రోత్సహించి అప్పటికప్పుడు వేదికపై మాట్లాడే చైతన్యాన్ని పెంపొందించారు. రైస్ మిల్లర్ కొండూరి శ్రీ రామ చంద్రమూర్తి మూర్తి చదువు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో మహిళలకు పీఎం స్వనిది రుణమేల

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం లోని మెప్మా విభాగం ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు స్థానిక ఇండియన్ బ్యాంక్ లో క్రెడిట్ కార్డులు, పీఎం స్వానిధి లోన్ మేళాని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులో వీధి వ్యాపారస్తులకు, చిరు వ్యాపారస్తులకు, సుమారు 88 మందికి గానూ, 20 లక్షల,35 వేలు సొమ్మును, ఋణముగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు, మునిసిపల్ చైర్మన్ అలమండ సత్యవతి, టిడిపి సీనియర్ నేత కౌన్సిలర్ అలమండ చనమయ్య తో పాటు స్థానిక బిజెపి నాయకులు,మెప్మా విభాగం ఏ డి ఎం సి పి. ప్రసాద్ బాబు సి ఓ నాయుడు డి ఈ ఓ రమేష్,ఆర్. పి లు, వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మునిసిపల్ చైర్మన్ , బిజెపి నాయకులు చేతుల మీదుగా జంబో చెక్కు,అదేవిధంగా పీఎం స్వానిధి క్రెడిట్ కార్డు కూడా వాళ్లకి అందచేయడం జరిగింది.

## తండ్రికి తగ్గ తనయుడు లోకేష్

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు అన్నారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పట్టణంలోని స్థానిక పెద్ద కొఠాయి సమీపంలో గల తెలుగుదేశం పార్టీ స్థూపం వద్ద నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు నారా లోకేష్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణుతో పాటు ఆరేపల్లి శ్రీనివాసరావు, సత్యనారాయణ, మడుపల్లి గోపాల్, సీతయ్య, కొవ్వలి బాబురావు, దొండపాటి ఏసు పాదం మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు